RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 170 | శుక్రవారం ,10, జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

# ప్రశ్నకు ప్రశ్నే జవాబు

ఏసీబీ అధికారుల ప్రశ్నలకు కేటీఆర్ కౌంటర్లు
ఫార్ములా–ఈ కేసులో ఆరున్నర గంటల విచారణ
మాజీ మంత్రికి పలు కోణాల్లో 50కి పైగా ప్రశ్నలు
రేసింగ్ అనుభవం లేని కంపెనీకి కాంట్రాక్టు ఎలా ఇచ్చారు?..
టెండర్లు ఎందుకు పిలవలేదు?
స్పాన్సరర్ తప్పుకొంటే చర్యలు తీసుకోలేదేం?
క్యాబినెట్ అనుమతి లేకుండా నిర్ణయం ఎలా?
కోడ్ ఉండగా.. నిధులు ఎలా ఇస్తారు?: ఏసీబీ
హైదరాబాద్‌కు బ్రాండ్ ఇమేజ్ తెద్దామని కృషి చేస్తే..
ఈ రంధ్రాన్వేషణ ఏమిటి?
నిధులు దుర్వినియోగం జరిగింది ఎక్కడ?
బీఆర్ఎసకు పేరొస్తుందనే సర్కారు రద్దు చేసింది
రేవంత్‌రెడ్డిపై కేసు ఎందుకు పెట్టరు?
కావాలంటే అరెస్టు చేసుకోండి అని వ్యాఖ్య సంక్రాంతి
తర్వాత మళ్లీ కేటీఆర్ విచారణ



ప్రశ్నలకు ఎదురు ప్రశ్నలు.. తెలియదు అన్న సమాధానాలు.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచటం కోసం తాము కృషి చేస్తే ఇప్పుడు రంధ్రాన్వేషణ ఏమిటంటూ నిలదీత.. అడిగిన ప్రశ్నలే మళ్లీ ఎన్నిసార్లు అడుగుతారు? కావాలంటే, అరెస్టు చేసుకోండని సవాల్.. చివరికి.. 'మీరిక వెళ్లొచ్చు' అని అధికారులు చెప్పినప్పుడు.. ముఖంలో ఆశ్చర్యంతో కూడిన ఆనందం.. ఏసీబీ విచారణ సందర్భంగా కేటీఆర్‌లో కనిపించిన భిన్న స్పందనలు ఇవీ..! ఫార్ములా–ఈ కారు రేసు కేసుకు సంబంధించి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు గురువారం ఆరున్నర గంటలకుపైగా విచారించి 50కి పైగా ప్రశ్నలు సంధించారు.

## వారానికి 90 గంటలు పనిచేయాలి

-ఎంత కాలమని భార్యలను చూస్తూ కూర్చుంటారు?
- ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలు



ముంబై, జనవరి 9: ఉద్యోగ జీవితం, వ్యక్తిగత జీవితంపై ప్రముఖ సంస్థ లార్సన్ అండ్ టూబ్రో (ఎల్అండ్‌టీ) చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. 'వారానికి 90 గంటలు పనిచేయాలి. అవసరమైతే ఆదివారాలూ బాధ్యతలు నిర్వర్తించాలి. ఎంత కాలం అని భార్యలను చూస్తూ కూర్చుంటారు?. వాళ్లయినా మిమ్మల్ని ఎంత సేపని చూ స్తారు..? ఇంట్లో కంటే కార్యాలయంలోనే ఎక్కువ సమయం ఉంటామని వారికి చెప్పండి. నేను ఆదివారమూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. మీతో పని చేయించుకోలేక పోతున్నందుకు చింతిస్తున్నాను. ఆదివారమూ మీతో పని చేయిస్తేనే నాకు సంతృప్తి' అని సుబ్రహ్మణ్యన్ మాట్లాడిన వీడియో బయటకు వచ్చింది. ఉ ద్యోగుల సమావేశం సందర్భంగా.. శనివారం తప్పనిసరిగా పనిచేయాలా? అన్న ప్రశ్న రావడంతో ఆయన ఈ సూచనలు చేశారు. కాగా, ఈ వీడియో ఎప్పటిదో మాత్రం తెలియలేదు. ఆయన వ్యాఖ్యలు మాత్రం వైరల్‌గా మారాయి. విమర్శలకు దారితీశాయి.

## ఆంధ్రప్రదేశ్‌లో కొత్త బైపాస్ ప్రారంభం

- ఏపీ పర్యటనలో ప్రధాని మోదీ
- చిలకలూరిపేట బైపాస్ ప్రారంభం
- జాతికి అంకితం చేసిన ప్రధాని

ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు.. విశాఖ వేదికగా రాష్ట్రంలో రూ.2,08,548 కోట్ల విలువైన పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. పూడిమడక వద్ద ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమ, విశాఖపట్నం రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేశారు. నక్కపల్లిలో రూ.1877 కోట్లు పెట్టుబడులతో బల్క్ డ్రగ్ పార్క్, రూ.4,593 కోట్లతో 10 ప్రాజెక్టులకు సంబంధించి రోడ్డు నిర్మాణం, విస్తరణ పనులు, రూ.2,139 కోట్లతో కృష్ణపట్నం పారిశ్రామిక పార్క్, రూ.6,028 కోట్లతో 6 రైల్వే ప్రాజెక్టులు, రూ.3,044 కోట్లతో 234.28 కి.మీ రోడ్లు, రూ.5,718 కోట్లతో 323 కి.మీ మూడు రైల్వే లైన్ పనులకు శంకుస్థాన చేశారు. అలాగే పల్నాడుజిల్లా చిలకలూరిపేట బైపాస్‌ను ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో జాతికి అంకితం చేశారు.

## 'ఇండీ' కూటమి లేనట్లేనా?

- కాంగ్రెస్‌కు 'చేయి'స్తున్న మిత్రపక్షాలు
- ఢిల్లీ ఎన్నికల్లో 'ఆప్'కు మద్దతిస్తున్నసమాజ్‌వాదీ, టీఎంసీ, ఉద్ధవ్ సేన
- కూటమిని మూసేయాలన్న ఒమర్ అబ్దుల్లా



న్యూఢిల్లీ, జనవరి 9: బీజేపీని ఓడించడమే లక్ష్యంగా గత లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆవిర్భవించిన 'ఇండీ' కూటమి ఉనికి ప్రస్తుతం ఎక్కడా కనిపించడం లేదు. ఒక్కో భాగస్వామ్య పార్టీ ఒక్కో తీరుగా వ్యవహరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల వరకే ఈ కూటమి పరిమితమైతే.. దానిని మూసివేయడం మంచిదని జమ్మూకశ్మీరు సీఎం, ఎన్‌సీ సీనియర్ నేత ఒమర్ అబ్దుల్లా అన్నారు. కూటమి నాయకత్వం, భావి వ్యూహాలకు సంబంధించిన ఎజెండాపై స్పష్టత లేకుండా పోయిందని ఆక్షేపించారు. భాగస్వామ్య పక్షాలైన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వేటికవి బరిలోకి దిగడం.. పరస్పరం విమర్శలు చేసుకుంటుండడం.. సమాజ్‌వాదీ అధినేత అఖిలేశ్ యాదవ్, టీఎంసీ, ఉద్ధవ్ శివసేన బహిరంగంగానే ఆప్‌కు మద్దతు ప్రకటించడం.. వారికి 'ఎక్స్' వేదికగా ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ధన్యవాదాలు తెలియజేయడం తెలిసిందే. ఇండీ కూటమి లోక్‌సభ ఎన్నికలవరకే పరిమితమని బిహార్‌లో ఆర్‌జేడీ యువనేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ కొద్దిరోజుల కిందట అనడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ఎన్ని ఎకరాలున్నా రైతుభరోసా

- జనవరి 26వ తేదీ నుంచి అమలు
- అన్నదాతల్లో రకరకాల అనుమానాలు
- రైతుభరోసా కింద పెట్టుబడి సాయం ఎవరెవరికి
- ఎన్ని ఎకరాల వరకు పెట్టుబడి సాయం అందిస్తారన్నది చాలా మందిలో ఉన్న ప్రశ్న
- చాలా మందిలో ఉన్న అనుమానానికి క్లారిటీ ఇచ్చే అవకాశం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటన
- వనపర్తి జిల్లాలో పర్యటించిన భట్టి విక్రమార్క
- కే వీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభం
- అన్నదాతల అకౌంట్లలో ఎకరానికి 12 వేల రూపాయలు
- రూ.8400 కోట్లు అన్నదాతల అకౌంట్లలోకి




తెలంగాణ రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకానికి రేవంత్ రెడ్డి సర్కార్ ముహూర్తం ఖరారు చేసిన సంగతి తెలిసిందే. జనవరి 26వ తేదీన రైతు భరోసా పథకాన్ని ప్రారంభించి.. ఒక్కో ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున అన్నదాతల అకౌంట్లలో జమ చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా పెట్టుబడి సాయం అందిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

అయితే.. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు డబ్బులు పక్కదారి పట్టాయని.. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ స్థలాలకు కూడా పెట్టుబడి సాయం అందించారని, ఈ పథకం ద్వారా పెద్ద పెద్ద భూస్వాములే లాభపడ్డారంటూ పెద్దఎత్తున ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈసారి రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని పదే పదే చెప్తూ వస్తోంది. ఈ మేరకు.. కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో స్థానికులు, రైతులతో మాట్లాడి.. విధివిధానాలు రూపొందించింది కూడా.

ఈ క్రమంలో.. మరి రైతుభరోసా కింద పెట్టుబడి సాయం ఎవరెవరికి ఇస్తారు..? ఎన్ని ఎకరాల వరకు ఇవ్వనున్నారు..?

## టీటీడీలో ప్రక్షాళన జరగాలి

- వీఐపీ సంస్కృతి నుంచి బయటపడాలి
- సామాన్య భక్తులే ప్రాధాన్యం కావాలి
- అధికారుల వైఫల్యం వల్లే తొక్కిసలాట
- ఈవో, ఏఈవోలు బాధ్యత తీసుకోవాలి
- పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది
- తప్పునకు పూర్తి బాధ్యత వహిస్తున్నాం
- క్షమాపణ చెబుతున్నా: డిప్యూటీ సీఎం పవన్
- తిరుపతిలో క్షతగాత్రులకు పరామర్శ

టీటీడీ పాలక మండలికి సామాన్య భక్తులే ప్రాధాన్యం కావాలని, సమూలంగా ప్రక్షాళన జరిగితేనే అది సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తొక్కిసలాట ఘటనపై విచారణ జరుగుతోందని, భవిష్యత్తులో ఏ ఆలయంలోనూ ఇలాంటివి జరగకుండా చర్యలు చేపడతామన్నారు.


## ఏవియేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- ➢ డ్రోన్ హబ్‌గా మన ఓర్వకల్లు
- ➢ డీప్ టెక్నాలజీతో స్వర్ణాంధ్ర విజన్-2047 సాధ్యం
- ➢ విమాన ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు
- ➢ కొత్త ఆలోచనలతో వస్తే స్టార్టప్‌గా ప్రోత్సాహం
- ➢ విశాఖ డీప్ టెక్నాలజీ సదస్సులో-2025 కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు




ఆంధ్రప్రదేశ్‌ను ఏవియేషన్ హబ్‌గా మారుస్తామని, ఓర్వకల్లును డ్రోన్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు చెప్పారు. విశాఖపట్నంలోని వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో జరుగుతున్న రెండు రోజుల ఏపీ డీప్ టెక్నాలజీ సదస్సు–2025కు ఆయన గురువారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అత్యధిక సంఖ్యలో విమాన ప్రయా ణం చేస్తున్నా సొంతంగా ప్రయాణికుల విమానం తయారు చేసుకోలేని స్థితిలో ఉన్నామని, రాబోయే ఐదేళ్లలో ఆ లోటు తీర్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. "ఇప్పుడు ఐటీ రంగంలోకి డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటివి అనేకం వచ్చాయి. ఈ టెక్నాలజీని ఉపయోగించని రంగం లేదు. ప్రపంచ సమస్యలకు ఏ మారుమూల ప్రాంతం నుంచైనా టెక్నాలజీతో పరిష్కారాలు చూపించవచ్చు. ఏపీ కూడా అందులో అగ్రస్థానంలో ఉండాలి. ముఖ్యమంత్రి కలగంటున్న విజన్–2047 స్వర్ణాంధ్ర సాధ్యం కావాలంటే దానికి డీప్ టెక్నాలజీ బాగా ఉపయోగ పడుతుంది. విమానయాన రంగం గత పదేళ్లలో ఎంతగానో అభివృద్ధి సాధించింది. భూమి అందుబాటులో ఉంటే ఏడాదిన్నర కాలంలో ప్రపంచస్థాయి విమానాశ్రయం నిర్మించే స్థితికి భారతదేశం చేరింది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి సంబంధించి ఎవరికి కొత్త ఆలోచనలు వచ్చినా వాటిని స్టార్టప్‌గా స్వీకరిస్తాం. ఇదే వేదికపై నుంచి ఆహ్వానిస్తున్నాం. వంద శాతం దేశీయ డ్రోన్ల తయారీని ప్రోత్సహిస్తున్నాం. దీనికి ప్రత్యేకంగా పీఎల్ఐ పథకం పెట్టి రూ.120 కోట్లు కేటాయించాం.

## ఏఐతో 9.2 కోట్ల ఉద్యోగాలు ఉఫ్!




- ఉద్యోగులను తగ్గించుకోనున్న 41 శాతం కంపెనీలు
- ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగులపై ప్రభావం
- వరల్డ్ ఎకానమిక్ ఫోరం తాజా నివేదిక

న్యూఢిల్లీ, జనవరి 9: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ).. ప్రస్తుతం సాంకేతిక రంగాన్ని శాసిస్తోంది. పోటీ ప్రపంచంలో దూసుకుపోవాలంటే ఏఐ ఆధారిత స్కిల్స్ తప్పనిసరి అనే పరిస్థితి నెలకొంది. ఇది మంచిదే అయినప్పటికీ.. రాబోయే రోజుల్లో ఈ కృత్రిమ మేధ(ఏఐ) వల్ల ఉద్యోగాలు భారీగా కోల్పోయే ప్రమాదం ఉందని 'వరల్డ్ ఎకానమిక్ ఫోరం ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్' తాజా నివేదిక పేర్కొంది.

# ప్రశ్నకు ప్రశ్నే జవాబు

ఉదయం పది గంటల సమయంలో ఏసీబీ కార్యాలయానికి తన న్యాయవాది రాంచందర్‌రావుతో కలిసి వెళ్లిన కేటీఆర్ సాయంత్రం ఐదు తర్వాత బయటకు వచ్చారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి, ఆయన కన్పించే విధంగా మరికొంత దూరంలో న్యాయవాది రాంచందర్‌రావును కూర్చోపెట్టారు. విచారణ పూర్తిగా సీసీ కెమెరాలతో కవర్ అయ్యే విధంగా ఏర్పాట్లు చేశారు. విచారణ ప్రక్రియను ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి పర్యవేక్షించగా జాయింట్ డైరెక్టర్ రుతిరాజ్, అడిషనల్ ఎస్పీ శివరాం శర్మ, సీఐయూ యూనిట్ డీఎస్పీ మాజిద్‌ఖాన్ కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఫార్ములా–ఈ రేసు ఒప్పందం, క్యాబినెట్ ఆమోదం తీసుకోకపోవడం, డబ్బుల బదిలీ, సచివాలయ బిజినెస్ రూల్స్ ఉల్లంఘన, స్పాన్సరర్ కంపెనీతో సాన్నిహిత్యం తదితర విషయాలపై ఏసీబీ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసులో ఫిర్యాదుదారుడైన ఐఏఎస్ అధికారి దానకిషోర్ వాంగ్మూలం, సహనిందితుడైన ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ వాంగ్మూలం ఆధారంగా కూడా ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది.

**పలు కోణాల్లో ప్రశ్నలు**

ఫార్ములా–ఈ రేసు తొలి ఒప్పందం ఏ విధంగా జరిగింది? దీనికి స్పాన్సరర్‌గా గ్రీన్కో కంపెనీకి చెందిన ఏస్ నెక్ట్స్‌జెన్‌ను ఎందుకు ఎంపిక చేశారు? వారికి క్రీడల నిర్వహణలో ఎలాంటి అనుభవం లేకున్నా.. వారినే ఎంపిక చేయడానికి కారణాలేమిటి? టెండర్లకు వెళ్లకుండా ఆ కంపెనీకే ప్రత్యక్షంగా అవకాశం ఎలా ఇచ్చారు? చలమలశెట్టి అనిల్‌కు మీకు మధ్య ఉన్న అనుబంధం ఏమిటి? అనే ప్రశ్నలను కేటీఆర్‌ను అడిగినట్లు తెలుస్తోంది. ఫార్ములా–ఈ కారు రేసు 9వ సెషన్ పూర్తయిన తర్వాత 10వ సెషన్‌కు సంబంధించి స్పాన్సరర్ తప్పుకుంటున్నట్లు మీకు ఎవరు చెప్పారు? త్రైపాక్షిక ఒప్పందం నుంచి స్పాన్సరర్ తప్పుకుంటే ఆ కంపెనీపై చట్టపరమైన చర్యలకు ఎందుకు వెళ్లలేదు? లీగల్ నోటీసు ఇద్దామని పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్ కుమార్ చెబితే మీరేమన్నారు? లీగల్ నోటీసు ఎందుకు వద్దన్నారు? అంటూ ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. అయితే, ఈ ప్రశ్నలకు కేటీఆర్ సమాధానాలు ఇవ్వకుండా ఎదురు ప్రశ్నలు వేశారని సమాచారం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచటం కోసం తాను ఫార్ములా–ఈ కారు రేసును తీసుకొస్తే అందులో మీరు బొక్కలెతుకుతున్నారని కేటీఆర్ పేర్కొన్నట్లు తెలిసింది.

ఏస్ నెక్ట్స్‌జెన్ విషయంలో నాటి అధికారుల సూచన మేరకే వ్యవహరించానని, ఎఫ్‌ఈఓతో పురపాలకశాఖ మరో ఒప్పందం చే సుకోవడంలో తప్పేముందని కేటీఆర్ ఎదురు ప్రశ్నించినట్లు సమాచారం. క్యాబినెట్ అనుమతి లేకుండా నిర్ణయం ఎలా తీసుకున్నారని ప్రశ్నించగా, క్యాబినెట్ అనుమతి లేకుండానే ఈ ప్రభుత్వం రేసును రద్దు చేసింది కదా! అని కేటీఆర్ పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పురపాలకశాఖ, ఎఫ్‌ఈఓ మధ్య ఒప్పందం జరిగితే పురపాలకశాఖ నిధులు వాడాలి కానీ, హెచ్‌ఎండీఏ నిధులు సుమారు రూ.46 కోట్లు ఎందుకు విదేశీ కంపెనీకి విదేశీ కరెన్సీ రూపంలో పంపించారు అని ప్రశ్నించగా, నిధుల ఖర్చు సంగతి అధికారులదని, విదేశీ కంపెనీకి వెళ్లిన డబ్బు అక్కడే ఉందని వారు చెబుతుంటే ఇక నిధులు దుర్వినియోగం అయ్యింది ఎక్కడ అని కేటీఆర్ బదులిచ్చారు. హెచ్‌ఎండీఏ నుంచి పది కోట్ల పైన నిధులు తీసుకోవాలంటే ఆర్థికశాఖ అనుమతి తీసుకోవాలి కదా అన్న ప్రశ్నకు.. తనకు ఆ విషయం తెలియదని ఆయన సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. మొత్తమ్మీద హెచ్‌ఎండీఏ నుంచి రూ.56 కోట్లు దుర్వినియోగం అయ్యాయి కదా అని ప్రశ్నించగా, సెకండ్ సెషన్ నిర్వహిస్తే బీఆర్ఎసకు పేరొస్తుందన్న కారణంతోనే ఈ ప్రభుత్వం ఆపివేసిందని, ప్రభుత్వానికి నష్టం చేసిన రేవంత్ రెడ్డిపైన కూడా కేసు నమోదు చేయాలని కేటీఆర్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. సచివాలయ బిజినెస్ రూల్స్ ఉల్లంఘన గురించి ప్రశ్నించినపుడు అదంతా ప్రధాన కార్యదర్శి పరిధిలోని అంశమని ఆమెనెందుకు ప్రశ్నించలేదని కేటీఆర్ పేర్కొన్నట్లు తెలిసింది.

**కోడ్ అమల్లో ఉండగా.. నిధుల విడుదలా?**

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో నిధుల విడుదలకు ఎలా అనుమతించారని ఏసీబీ అధికారులు ప్రశ్నించగా ఎన్నికల కమిషన్ తమకేమీ లేఖ రాయలేదని, అంతా అధికారులు చూసుకునే వ్యవహారమని కేటీఆర్ బదులిచ్చినట్లు సమాచారం. మొత్తానికి ఏసీబీ విచారణలో చాలా వరకు ప్రశ్నలకు తెలియదు అనే జవాబుతో పాటు.. ప్రశ్నకు ప్రశ్ననే కేటీఆర్ సంధించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కేటీఆర్‌ను ప్రశ్నలు అడిగే సమయంలో ఏసీబీ అధికారులు పలుమార్లు విరామం ఇచ్చారు. అయితే, మళ్లీ మళ్లీ అవే ప్రశ్నలు అడగటంతో ఒక దశలో కేటీఆర్ కొంత అసహనానికి గురై.. 'ఇదొక పనికిరాని కేసు.. నన్ను ఎందుకు వెంటాడుతున్నారు? ఇందులో కొత్తగా బయటపడేది ఏమీ లేదు. మీరు నన్ను అరెస్టు చేయదలచుకుంటే చేసుకోండి. మళ్లీ వేసిన ప్రశ్నలే వేయడం వల్ల ఉపయోగం లేదు' అని చెప్పినట్లు సమాచారం.

**టెన్షన్‌లో కేటీఆర్!**

విచారణ ప్రారంభించినప్పటి నుంచి కేటీఆర్ కొంత టెన్షన్‌గానే ఉన్నారని, పలుమార్లు అధికారులు విరామం ఇచ్చి ప్రశ్నలు అడిగినా ఆయనలో అసహనం కన్పించిందని, లంచ్ టైంలోనూ ముభావంగా ఉన్నారని సమాచారం. విచారణ ముగిసిన తర్వాత మీరు వెళ్లిపోవచ్చు అని ఏసీబీ అధికారులు చెప్పినపుడు కేటీఆర్ ముఖంలో ఆశ్చర్యం, ఆనందం కనిపించిందని.. మంచినీళ్లు తాగి ఆయన ఏసీబీ ఆఫీసు నుంచి బయటకు వచ్చేశారని తెలిసింది.

**సంక్రాంతి తర్వాత మరోసారి విచారణ**

తొలిరోజు విచారణలో ఏమీ బయటపడకపోవడంతో కేటీఆర్‌ను మరోసారి విచారణకు పిలవాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో మూడో నిందితుడైన బీఎల్ఎన్ రెడ్డి విచారణ కూడా ముగిసిన తర్వాత కేటీఆర్‌ను సంక్రాంతి పండుగ అనంతరం మళ్లీ పిలవవచ్చని తెలుస్తోంది.

**సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు పిటిషన్‌పై అత్యవసర విచారణకు నిరాకరణ**

**-15న విచారణ జరుపుతామని సీజేఐ స్పష్టీకరణ**

ఫార్ములా–ఈ కారు రేసు కేసులో నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తక్షణమే విచారణ జరిపేందుకు న్యాయస్థానం నిరాకరించింది. శుక్రవారం అత్యవసర విచారణ చేపట్టాలని కేటీఆర్ తరఫు న్యాయవాదులు చేసిన విజ్ఞప్తిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా తోసిపుచ్చారు. ముందుగా లిస్ట్ చేసిన ప్రకారం ఈ నెల 15న విచారణ చేపడతామని స్పష్టం చేశారు. తనపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో ఆ తీర్పును సవాల్ చేస్తూ కేటీఆర్ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని న్యాయవాది మోహిత్‌రావు రిజిస్ట్రార్‌కు విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రార్ సీజేఐకి నివేదించడంతో కేటీఆర్ పిటిషన్‌పై విచారణకు ఈ నెల 15వ తేదీని కేటాయించారు. గురువారం మరోసారి కేటీఆర్ న్యాయవాదులు సీజేఐ బెంచ్ ముందు ప్రస్తావించారు. శుక్రవారం విచారణ జరపాలని కోరారు. స్పందించిన సీజేఐ.. అత్యవసర విచారణకు నిరాకరించారు.

## ఏఐతో 9.2 కోట్ల ఉద్యోగాలు ఉష్!

ప్రపంచవ్యాప్తంగా 41% కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకోవాలని భావిస్తున్నాయని తెలిపింది. ఏఐ వల్ల 2030 నాటికి 17 కోట్ల కొత్త ఉద్యోగాలు వస్తాయని అంచనా వేసి న ఈ నివేదిక.. 9.2 కోట్ల ఉద్యోగాలు పోతాయని తెలిపింది. ఏఐ టూల్స్ అభివృద్ధి, డిజైన్ చేసే నైపుణ్యం కలిగిన కొత్త వారిని నియమించుకోవడానికి 70% కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయని పేర్కొంది. భవిష్యత్తులో ఏఐ, బిగ్ డేటా, సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలకు అధిక డిమాండ్ ఉంటుందని వెల్లడించింది. ఏఐ పాత్ర పెరిగినప్పటికీ.. సృజనాత్మక ఆలోచన, క్రియాశీలత వంటి మానవ నైపుణ్యాలు కూడా కీలకమేనని తెలిపింది. జనరేటివ్ ఏఐ, టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పులు.. పరిశ్రమలు, కార్మిక రంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయని, ఈ నేపథ్యంలో వ్యాపారులు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని, నైపుణ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టి, స్థిరమైన ప్రపంచ శ్రామిక శక్తిని నిర్మించాల్సిన అవసరం ఉందని వరల్డ్ ఎకానమిక్ ఫోరం ప్రతినిధి టిల్ లియోపోల్డ్ చెప్పారు.

## టీటీడీలో ప్రక్షాళన జరగాలి



టీటీడీలో ఈ ఘటన జరగడం వ్యక్తిగతంగా తనను చాలా బాధపెట్టిందని, క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. తిరుపతిలో జరిగిన దుర్ఘటనలో గాయపడిన క్షతగాత్రులను గురువారం స్విమ్స్‌లో ఆయన పరామర్శించారు. తొక్కిసలాట ఎలా జరిగింది? ఆ సమయంలో అక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి బయట మీడియాతో మాట్లాడారు. టీటీడీ చైర్మన్, ఈవో, ఏడీఈవోల మధ్య గ్యాప్ ఉ న్నట్టు తెలుస్తోందన్నారు. మృతుల కుటుంబాల ఇళ్లకు పాలకమండలి సభ్యులు వెళ్లి పరామర్శించాలని సూచించారు. 'కొండపై వీఐపీ సంస్కృతి ఆగిపోవాలి. అక్కడి అధికారులు కామన్‌మ్యాన్ ఫోకసకు రావాలి. ఏకాదశి టోకెన్ల జారీలో 1100 మంది పోలీసులు, వంద మందికి పైగా పోలీస్ అధికారులు బందోబస్తు చేసినా ఇలాంటి దుర్ఘటన జరగడం విచారకరం. పోలీసులు ఉన్నారా? అంటే ఉన్నారు.

ఇలాంటి తొక్కిసలాటలు జరిగినప్పుడు సహాయక చర్యలు ఎలా ఉండాలి? అనే డిజాస్టర్ మేనేజ్మెంట్ కనిపించలేదు. క్రౌడ్ మేనేజ్మెంట్ ఇప్పటికీ పోలీసులకు అలవాటు కాలేదు. నా కళ్లముందు ఇప్పుడే చూశా. మీడియా సమావేశం పెట్టేందుకు జనసమూహం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎంగా బాధ్యత తీసుకుని పోలీసులకు చెబితే కానీ జనాన్ని నియంత్రించలేకపోతున్నారు. గరుడసేవలో 4 లక్షల మంది భక్తులు వస్తే ఎలాంటి దుర్ఘటనలు జరగనప్పుడు, బైరాగపట్టెడ కేంద్రంలో 2,500 మంది వస్తే ఎందుకు జరిగింది? ఈవో, ఏడీఈవోలు బాధ్యత తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పాలకమండలి ఇది. భక్తులకు మెరుగైన సేవలందించడం మీ బాధ్యత. ఈ రోజు టీటీడీ అధికారులు విఫలమయ్యారు. మీరు సరిగ్గా చేయకపోవడం వలనే సీఎంతో పాటు నేను, ప్రభుత్వం మాట పడాల్సి వస్తోంది.

తప్పు జరిగింది కాబట్టి పూర్తి బాధ్యత వహిస్తున్నాం. ప్రభుత్వం నుంచి టీటీడీ బోర్డు సభ్యుడు, పోలీస్ అధికారులు క్షమాపణ చెప్పి సంతాపం ప్రకటించాలి. తెల్లవారుజామున ఇచ్చే టికెట్ల కోసం ఎందుకు అన్ని గంటల పాటు కూర్చోబెట్టారు. తప్పు ఎక్కడ జరిగింది? పోలీసులు సకాలంలో ఎందుకు స్పందించలేదు? బైరాగపట్టెడ కేంద్రంలో ఎందుకు లైట్లు ఏర్పాటు చేయలేదు? భవిష్యత్తులో తొక్కిసలాట ఘటనలు జరగకుండా చూస్తాం. టీటీడీ అధికారులూ.. మనకు కావాల్సింది సగటు భక్తుడు ప్రశాంతంగా దర్శనం చేసుకుని క్షేమంగా ఇంటికి వెళ్లడం. ఇప్పటికైనా మేల్కొండి' అని పవన్ అన్నారు.

# ఏవియేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

డ్రోన్ పరికరాల దిగుమతిపై నిషేధం కూడా విధించాం" అని రామ్మోహన్ తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎస్‌టీపీఐ అదనపు డైరెక్టర్ సతీశ్, సదస్సు నిర్వాహకులు శ్రీధర్ కొసరాజు పాల్గొన్నారు.

**మెడ్‌టెక్ జోన్‌లో తొలి ఏఐ సెజ్: మెడ్‌టెక్**

ప్రపంచంలో పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే తొలి ప్రత్యేక ఆర్థిక మండలి (ఏఐ–ఎసఈజెడ్) విశాఖపట్నంలోని ఏపీ మెడ్‌టెక్ జోన్‌లో ఉందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, వ్యవస్థాపక సీఈఓ జితేంద్రశర్మ తెలిపారు. డీప్ టెక్నాలజీ సదస్సు–2025లో ఆయన మాట్లాడారు. కోవిడ్ సమయంలో ప్రపంచంలో రోజుకు 12 లక్షల ఆర్‌టీపీసీఆర్ కిట్లు వినియోగించగా, అందులో 11 లక్షలు మెడ్‌టెక్ జోన్‌లో తయారైనవి అని చెప్పారు. దీనికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన విజన్ కారణమన్నారు. ప్రపంచంలో సీటీ స్కానర్ తయారీ కంపెనీలు 4 ఉంటే ఒకటి ఇక్కడే ఉందన్నారు. అందుబాటులో ఉన్న వైద్యుల సహకారంతో 5జీ టెక్నాలజీ ద్వారా టెలీ సర్జరీ చేయడానికి అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

**ఏఐతో మెరుగైన వైద్య సేవలు: డాక్టర్ రమేశ్ పోతినేని**

ఏఐతో వైద్య రంగంలో మెరుగైన సేవలు అందించవచ్చునని విజయవాడ రమేశ్ ఆస్పత్రుల అధినేత డాక్టర్ రమేశ్ పోతినేని చెప్పారు. ఏపీ డీప్ టెక్నాలజీ సదస్సులో 'వియర్‌బుల్ డివైజెస...ప్రివెంటివ్ హెల్త్‌కేర్, ఏఐ బేస్డ్ పర్సనల్ మెడికేషన్' అనే అంశంపై గురువారం జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. దేశంలోనే మొదటిగా ఏఐను ఉపయోగించి వైద్యసేవలను మెరుగుపరిచిన ఘనత తమకు దక్కుతుందన్నారు. టెలీ–ఐసీయూ సిస్టమ్‌కు ఏఐను అనుసంధానం చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా రోగులకు పర్యవేక్షిస్తూ అవసరమైన మందులను అందిస్తున్నామన్నారు.

**విజన్-2047కి సంపూర్ణ సహకారం**

ఏపీకి మళ్లీ పూర్వ వైభవం వచ్చిందని, విజన్–2047కు సంపూర్ణ సహకారం అందిస్తామని ఎన్ఆర్ఐ, సింగపూర్ నివాసి ఆనంద్ గోవిందలూరి తెలిపారు. గురువారం డీప్ టెక్నాలజీ సదస్సు ప్రాంగణంలో 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఏపీ అమలుచేస్తున్న ఐటీ పాలసీ ప్రోత్సాహకరంగా ఉందన్నారు. సింగపూర్‌లో వెంచర్ కేపిటలిస్టగా సేవలందిస్తున్న 'గోవిన్ కేపిటల్స్' ఏపీలో డిజిటల్ హెల్త్, ఎడ్యుకేషన్ స్టార్ట్‌పలకు పెట్టుబడి సహకారం అందిస్తుందన్నారు.

**సందడి చేసిన రోబో డాగ్**

ఏపీ డీప్ టెక్నాలజీ సదస్సులో రోబో డాగ్ సందడి చేసింది. పైటెక్ సంస్థ ప్రదర్శించిన ఈ సాంకేతిక శునకం అందరినీ ఆకట్టుకుంది. ఏఐతో పనిచేసే ఈ రోబో డాగ్‌ను రిమోట్ కంట్రోల్‌తో నియంత్రించవచ్చు. ఇది నడుస్తుంది. పరుగెడుతుంది. డ్యాన్స్ చేస్తుంది. ఈ శునకాలను నిఘా అవసరాలకు ఉ పయోగించుకోవచ్చునని నిర్వాహకులు తెలిపారు. వీటికి అమర్చిన కెమెరాల ద్వారా అది ఎక్కడికి వెళితే.. అక్కడి దృశ్యాలను అందిస్తుందన్నారు. అమెరికా అధ్యక్షుడిగా ఎంపికైన ట్రంప్ ఇలాంటి 250 రోబో డాగ్‌లను తన భవనంలో సెక్యూరిటీ కోసం ఉపయోగించారని నిర్వాహకులు తెలిపారు. వీటివిలువ రూ.2 లక్షల నుంచి రూ. 2.5 లక్షల వరకు ఉంటుందన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో కొత్త బైపాస్ ప్రారంభం

పల్నాడు జిల్లా చిలకలూరిపేట మీదుగా నుంచి నేషనల్ హైవే 16 వెళుతోంది.. అయితే ఆ సమీపంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో హైవేను ఆరు వరుసల విస్తరిస్తున్న సమయంలో చిలకలూరిపేట బైపాస్ అంశం ప్రస్తావనకు వచ్చింది. ఈ బైపాస్ నిర్మాణంపై కొద్ది రోజులు సందిగ్ధత కొనసాగింది. చివరికి 2019లో కేంద్రం చిలకలూరిపేట బైపాస్‌కు రూ.518.24కోట్లు మంజూరు చేసింది.. కానీ కరోనా కారణంగా పనులు ఆగిపోయాయి. ఈ బైపాస్ నిర్మాణ పనులకు సంబంధించి ఓ కంపెనీకి దక్కిన టెండర్లు రద్దు చేయగా.. మళ్లీ అదే కంపెనీకి టెండర్లు వచ్చాయి. చివరికి చిలకలూరిపేట బైపాస్ పనులు 2021 జులైలో తిరిగి ప్రారంభమయ్యాయి.

ఈ చిలకలూరిపేట బైపాస్‌ను ఆరు వరుసలతో పాటుగా.. బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు, సర్వీసు రోడ్లు, రెండు వైపులా ప్రహరీ,ఒక మెగా వాట్ సోలార్ పవర్, మొక్కల పెంపకం, బైపాస్ మొత్తం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఒక్కమాటల చెప్పాలంటే అధునాతన వసతులతో ఈ బైపాస్ నిర్మాణాన్ని 2024 డిసెంబర్ నాటికి పూర్తి చేశారు అధికారులు. అయితే ఈ బైపాస్ పనుల్ని ప్రధాని మోదీ ప్రారంభించాల్సి ఉండగా.. వాయిదా పడింది. ఈ క్రమంలో అధికారులు వాహనాలను మాత్రం అనుమతించారు.. తాజాగా ప్రధాని మోదీ అధికారికంగా విశాఖపట్నం వేదికగా బైపాస్‌ను జాతికి అంకితం చేశారు. ఈ బైపాస్ నిర్మాణానికి సహకరించిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ధన్యవాదాలు తెలిపారు. ఈ బైపాస్ అందుబాటులోకి రావడంతో ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు.. పట్టణంతో పాటుగా బొప్పూడి, గణపవరం, తిమ్మాపురం వరకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే వాహనదారులు, స్థానికులు కూడా బైపాస్ అందుబాటులోకి రావడంతో హర్షం వ్యక్తం చేశారు. మొత్తానికి చిలకలూరిపేట జనాల బైపాస్ కల ఇన్నాళ్లకు నెరవేరిందని చెప్పాలి.

# ఎన్ని ఎకరాలున్నా రైతుభరోసా

ఇలా రకరకాల ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. అయితే.. గతంలో రైతుబంధుకు ఎలాంటి ల్యాండ్ సీలింగ్ లేక పోవటం వల్ల సన్న, చిన్నకారు రైతులకంటే భూస్వాములకే లాభం చేకూరిందంటూ పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ మేరకు పథకానికి సీలింగ్ పెట్టాలని కూడా రేవంత్ సర్కార్ గతంలో యోచించింది. అయితే.. ఐదెకరాల వరకు ఇవ్వాలా.. పది ఎకరాల వరకు ఇవ్వాలా.. అన్నది కూడా చర్చించి నిర్ణయం తీసుకుంటామని గతంలో ప్రభుత్వ పెద్దలు చెప్పిన మాట. దీంతో.. ప్రస్తుతం పథకం అమలుకు ప్రకటన వెలువడిన నేపథ్యంలో.. ఎన్ని ఎకరాలున్నవారికి రైతు భరోసా ఇస్తారన్న క్లారిటీ లేక అన్నదాతల్లో గందరగోళం నెలకొంది.

ఈ సందర్భంగా.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. వనపర్తి జిల్లాలో పర్యటించిన భట్టి విక్రమార్క.. రేవల్లి మండలం తల్పనూరు గ్రామంలో 33/11 కే వీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి విక్రమార్క.. రైతు భరోసా పథకం గురించి శుభవార్త వినిపించారు. జనవరి 26 నుంచి అన్నదాతల అకౌంట్లలో ఎకరానికి 12 వేల రూపాయల.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్టు భట్టి ప్రకటించారు.

అయితే.. రైతు భరోసా కొందరికే వస్తుందటా అంటూ కొందరు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరికీ రైతు భరోసా ఇస్తామని ధైర్యంగా చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. సాగు చేసే ప్రతీ ఎకరానికి రైతు భరోసా ఇస్తామన్నారు. ఎన్ని ఎకరాల సాగు భూమి ఉన్నా.. అన్ని ఎకరకాలకు పెట్టుబడి సాయం అందిస్తాని క్లారిటీ ఇచ్చారు. రైతు భరోసా పథకం కింద.. రూ.8400 కోట్లు అన్నదాతల అకౌంట్లలోకి వెయ్యబోతున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భట్టి విక్రమార్క చేసిన ఈ ప్రకటనతో.. పాటు ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా.. మాజీ సీఎం కేసీఆర్ 200 ఎకరాలు సాగు చేస్తే.. ఆ మొత్తం సాగు భూమికి రైతు భరోసా ఇస్తామని ప్రకటించటాన్ని చూస్తే.. పెట్టుబడి సాయానికి ఎలాంటి సీలింగ్ పెట్టట్లేదని తెలుస్తోంది. మరి.. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలు, మార్గదర్శకాలు ప్రభుత్వం అధికారికంగా విడుదల చేస్తే గానీ.. అసలు ముచ్చట భయటపడదు. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తారు.. ఎలాంటి వారికి ఇస్తారు అన్న అంశాలపై ఓ క్లారిటీ రాదు.

## కెనడా పీఎం రేసులో భారత సంతతి నేత

టొరంటో: భారత సంతతి నేత, ఎంపీ చంద్ర ఆర్య కెనడా ప్రధాని పదవికి అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. "మన దేశాన్ని పునర్నిర్మించడం కోసం, భావి తరాలకు సౌభాగ్యాన్ని అందజేయడం కోసం చిన్న, మరింత సమర్థవంతమైన ప్రభుత్వాన్ని నడపటానికి నేను తదుపరి ప్రధాన మంత్రి పదవికి పోటీలో ఉన్నాను" అని ఎక్స్ పోస్ట్‌లో తెలిపారు. జస్టిన్ ట్రూడో ఇటీవల ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. చంద్ర ఆర్య కర్ణాటకలోని తుమకూరు జిల్లా, సిరా తాలూకా, ద్వర్లు గ్రామానికి చెందినవారు.

# జిడిపి పతనం




కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గురించి ఒకవైపు ఊదరగొడుతూ, దేశ ప్రజలను భ్రమల్లో ముంచే ప్రయత్నం చేస్తుండగా మరోవైపు దానికి భిన్నమైన వాస్తవ దృశ్యాలు ఒక్కొక్కటిగా ఆవిష్కృతమౌతున్నాయి. నిరుద్యోగం, అధిక ధరలు, ద్రవ్యోల్బణం, పాతాళానికి రూపాయి వంటి అంశాల తరువాత ఇప్పుడు స్థూల దేశీయోత్పత్తి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్టు-జిడిపి) చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25)లో జిడిపి 6.4 శాతానికి పరిమితం కానుందని అంచనా వేస్తూ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీసు (ఎన్ఎస్ఓ) తాజాగా విడుదల చేసిన గణాంకాలు చర్చనీయాంశంగా మారాయి. ఈ అంచనాలు నిజమైతే ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా విజృంభణ తరువాత గడిచిన నాలుగేళ్ల కాలంలో అతి తక్కువ పెరుగుదల అంచనా ఇదే రానున్న ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి సన్నద్ధమౌతున్న వేళ ఈ తాజా అంచనాలు విడుదల కావడం గమనార్హం.

నిజానికి గతంలోనే జిడిపి పతనానికి సంబంధించిన సంకేతాలు వెలువడ్డాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 తొలి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) 6.7 శాతం జిడిపి వృద్ధి మాత్రమే నమోదైంది. గత ఏడాది అదే సమయానికి జిడిపి 8.2 శాతంగా ఉండటం గమనార్హం. గత సంవత్సరం అన్ని త్రైమాసికాల్లోనూ సగటున 8 శాతం జిడిపి వృద్ధి నమోదు కావడంతో ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 7.2 శాతం జిడిపి సాధించవచ్చని ఆర్‌బిఐ తొలుత అంచనా వేసింది. ఆ తరువాత దానిని సవరించి 7.1 శాతం వృద్ధి ఖాయమని పేర్కొంది. అయితే, తొలి త్రైమాసికంలో ఆ అంచనాను అందుకోలేదు. ఇక రెండవ త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్)లో వృద్ధి రేటు ఏకంగా 5.4 శాతానికి పడిపోయింది. ఇది రెండేళ్లలో కనిష్టం! మూడవ త్రైమాసికంలో రెండవ త్రైమాసికంతో పోలిస్తే కొంత పుంజుకున్నట్టు కనిపించినప్పటికీ తొలుత వేసిన అంచనాలతో పోలిస్తే దిగదుడుపే! మరోవైపు స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ యాడెడ్-జివిఎ) గణాంకాలు కూడా తగ్గుదలనే చూపుతున్నాయి. జివిఎ 8.3 శాతం నుండి 6.8 శాతానికి పడిపోయింది. తొమ్మిది నెలల పాటు వరుసగా ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకున్న ఈ దిగజారుడును నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. మొదటి త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థ మందగమనానికి ఎన్నికల కోడ్ కారణమని ప్రధానమంత్రితో పాటు ఆయన వందిమాగధులు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేశారు. ఇప్పుడు వృద్ధి రేటు నేల చూపులు చూస్తోందని స్పష్టమౌతోంది. ఫిబ్రవరి ఒకటవ తేదీన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలను పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ ఆర్థిక పతనానికి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు ఏమని సంజాయిషి ఇస్తుందో వేచి చూడాల్సిందే!

అదాని, అంబాని వంటి కొద్దిమంది కార్పొరేట్లకు మేలు చేసే నయా ఉదారవాద ఆర్థిక విధానాలే ఈ పరిస్థితికి కారణం. ఈ కారణంగానే ప్రజల మధ్య అంతరాలు పెరుగుతున్నాయన్న సత్యాన్ని గుర్తించడానికి మోడీ ప్రభుత్వం నిరాకరిస్తోంది. దేశంలో పెరుగుతున్న పేదరికాన్ని, అకలి కేకలను, నిరుద్యోగం, ఉపాధి రహిత పరిస్థితులను అనేక జాతీయ, అంతర్జాతీయ నివేదికలు ఎత్తి చూపినా కేంద్ర సర్కారులో చలనం ఉండటం లేదు. ప్రభుత్వ ఖర్చును, ముఖ్యంగా పేదల కోసం చేసే ఖర్చును భారీగా పెంచాలని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎందరో నిపుణులు, ఆర్థిక వేత్తలు చేసిన సూచనలను ఉద్దేశపూర్వకంగానే పెడచెవిన పెడుతున్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు నిధుల దిగ్గోతే దీనికి నిదర్శనం. కనీస మద్దతు ధర చట్టం కోసం ఏళ్ల తరబడి రైతాంగం చేస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. రూపాయి విలువ పతనం కారణంగా ఎరువుల ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశ వ్యాప్తంగా ప్రజల జీవన ప్రమాణాల్లో పెరుగుతున్న అంతరాలే మోడీ ప్రభుత్వ విధానాల వైఫల్యానికి నిదర్శనం!

# ఆశ కలిగించి, ఆవిరైన 'భగవత్' బోధ!

దేశ మత సామరస్యం, ఆధ్యాత్మిక వైవిధ్యం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ చూడని సంక్షోభాన్ని, దాడిని ఎదుర్కొంటున్న సమయంలో, రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) అధినేత వాటికి ప్రాణం పోసినట్టు మాట్లాడారు. మసీదుల కింద హిందూ ఆలయాలను వెతికి వివాదాలు రేకెత్తించడం మానుకొమ్మని ఆయన తన అనుచర గణాలకు పిలుపు ఇచ్చారు. గత డిసెంబరు 19న పూణేలో ఒక సభలో మాట్లాడుతూ భగవత్ ఈ హితబోధ చేశారు. దీనికి దేశంలోని సెక్యులర్‌వాదులు ఎంతో హర్షించారు. మైనారిటీ మతాల పెద్దలు కూడా సంతృప్తి చెందారు. నవశకం ప్రారంభం కాబోతోందా అనే ఆశాభావ వాతావరణం కనిపించింది.

అయోధ్య వివాదాస్పద స్థలం హిందూ సంస్థలకు, బాలరాముడికి చెందాలంటూ 2019లో దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానితో ఆ స్థలంలో బ్రహ్మాండమైన రామ మందిర నిర్మాణం జరిగింది. మొన్నటి లోక్‌సభ ఎన్నికలకు ముందు దాని మహా ప్రారంభోత్సవం జరిగింది. ఈ చర్యతో లోక్‌సభలో 400 స్థానాలు గెలుచుకుంటామని ఆశించిన బీజేపీకి 240 సీట్లే వచ్చిన సంగతి తెలిసిందే. ప్రజలు ఎల్లకాలం ఆలయ సెంటిమెంట్లకు, పరమత ద్వేషానికే ప్రాధాన్యం ఇస్తారనే భ్రమలు వదులుకోవాలని, ప్రజల జీవన సమస్యలను పాలకులు పట్టించుకోనప్పుడు కేవలం విగ్రహ పుష్టితో ఓట్ల వృష్టి ఎంతోకాలం సాగదని ఈ ప్రజా తీర్పు హెచ్చరించింది. అయితే ఊతకర్రల మీద ఆధారపడి అధికారంలోకి వచ్చినా హిందుత్వ ఎజెండాను పూర్తిస్థాయిలో అమలుపరచడానికి బీజేపీ పాలకులు వెనుకాడటం లేదు. అయోధ్య విజయంతో బలం పుంజుకున్న పరివార్ శక్తులు ముస్లింలపై ద్వేషాన్ని రగిలించే కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్లోని సంభాల్ జిల్లాలో గల షాహీ జామా మసీదుపై తాజాగా వివాదం లేవదీశారు. అక్కడ అంతకు పూర్వమున్న హరిహర ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి బాబర్ 1526లో ఆ మసీదును నిర్మించాడని స్థానిక కోర్టుకు వెళ్లారు. మసీదు సర్వేకి సంభాల్ కోర్టు గత ఏడాది నవంబర్ 19న ఆదేశించింది. అదే రోజు జిల్లా అధికారుల పర్యవేక్షణలో సర్వే నిర్వహించారు. రెండవసారి సర్వేకి నవంబర్ 24న అధికారులు తమ సిబ్బందితో వెళ్లడంతో మసీదును కూల్చివేయడానికి వచ్చారనే భయం కమ్ముకొని పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకున్నారు. జనాన్ని అదుపు చేయడానికి పోలీసులు రంగంలోకి దిగారు. ఆ ఘర్షణల్లో అయిదుగురు దుర్మరణం పాలయ్యారు.

మసీదులు, దర్గాల కింద ఆలయాలున్నాయని, వాటి పునరుద్ధరణకు ఆదేశించాలని కోరుతూ హిందూ సంస్థలు స్థానిక కోర్టులకు ఎక్కితే, కొన్ని కోర్టులు అటువంటి మసీదులపై సర్వేకి ఆదేశించాయి. వారణాసిలో 1670లో నిర్మించిన గ్యాన్‌వాపి మసీదు వివాదం ఇందులో ముఖ్యమైనది. దీని కింద విశ్వనాథుని ఆలయం ఉందని ఆలయ పునరుద్ధరణ శక్తులు వాదిస్తున్నాయి. 1669లో ఔరంగజేబు ఆదేశాలపై అక్కడి విశ్వనాథ ఆలయాన్ని కూల్చివేసి ఆ శిథిలాల మీద మసీదు నిర్మించారన్నది వారి వాదన. మసీదు దక్షిణ భాగంలో పూజలు చేసుకోడానికి స్థానిక న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులతో క్షణం జాగు చేయకుండా అక్కడ ఆరాధన ప్రారంభించారు. ఇది 2024 ఫిబ్రవరి 1న జరిగింది. అందుకు నిరసన సంకేతంగా ఆ మరుసటి రోజు శుక్రవారం నాడు అసాధారణ స్థాయిలో 3000 మంది ముస్లింలు ఆ మసీదులో ప్రార్థనకు హాజరయ్యారు. గ్యాన్‌వాపికి కూడా బాబ్రీ మసీదుకు కలిగిన పరిస్థితే కలుగుతుందని వారు భయపడుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మధురలో కృష్ణుడి గుడిని కూల్చివేసి ఔరంగజేబు అక్కడ షాహీ దర్గాను కట్టాడన్నది మరో వివాదం. ఈ వివాదాలు దేశంలో మత సామరస్యాన్ని దారుణంగా దెబ్బ తీస్తూ ఎక్కడికక్కడ మందుపాతరలను సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో%-% నాయకులం అయిపోవాలనే అత్యాశతో మసీదుల కింద శివలింగాల కోసం వెతకడం మానుకోండని మోహన్ భగవత్ హెచ్చరించడం బాగుంది. 'ప్రతి రోజూ ఒక కొత్త వివాదాన్ని రేకెత్తిస్తుంటే దానిని ఎలా అనుమతిస్తారు? ఇది ఇలా కొనసాగడానికి వీల్లేదు. మనం కలిసి బతకగలమని చూపించాలి,' అని కూడా భగవత్ హితవు చెప్పారు. 'ప్రపంచానికి శాంతి సామరస్యాలు కావాలి, భారతదేశం తన భిన్నత్వంలో ఏకత్వ సంప్రదాయాన్ని, అందరినీ కలుపుకొనిపోయే సమ్మిళిత తత్వాన్ని ప్రదర్శించి విశ్వగురువుగా నిరూపించుకోవాలి' అని కూడా అన్నారు ఆయన.




భగవత్ పూణే ప్రసంగం సద్దుమణగకముందే ఆర్ఎస్ఎస్ సోదర సంస్థలు తాము అందుకు అంగీకరించబోమని కరాఖండిగా స్పష్టం చేశాయి. మతసంబంధ విషయాల్లో మతసంస్థలే నిర్ణయం తీసుకోవాలి కాని ఆర్ఎస్ఎస్ కాదని అఖిల భారతీయ సంత్ సమితి దృఢంగా ప్రకటించింది. మత నాయకుల నిర్ణయాలను ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌లు గౌరవించాలని కూడా సంత్ సమితి స్పష్టం చేసింది. మసీదులను కూల్చి ఆలయాలు నిర్మించవలసిన స్థలాలు ఇంకా 56 ఉన్నాయని ఈ సమితి ప్రధానకార్యదర్శి స్వామి జితేంద్రానంద సరస్వతి వెల్లడించారు. మోహన్ భగవత్ తమను శాసించలేరని, ఆయనకు ఆ స్థాయి లేదని జగద్గురు రామభద్రాచార్య అభిప్రాయపడ్డారు. ఆర్ఎస్ఎస్ వార పత్రిక 'ది ఆర్గనైజర్' మోహన్ భగవత్ హితబోధను సుతిమెత్తగా చెత్త బుట్టకు చేరవేసింది. 'మసీదుల కింద గల గుడులను పునరుద్ధరించాలన్నది మన జాతీయతా గుర్తింపు సంబంధమైనది, నాగరికతా న్యాయం కోసం ఉద్దేశించినది. దీనిని కుహనా సెక్యులర్ అద్దంలో హిందూ ముస్లిం గొడవగా చూడరాదు' అని ఆ పత్రిక తన సంపాదకీయంలో పేర్కొని, అలా అధినేత మాటనే కొట్టిపారేసింది. ఈ దేశానిది హిందూ జాతీయతేనని నొక్కివక్కాణించింది.

మోహన్ భగవత్ వ్యాఖ్యల్లో వ్యక్తమైన సర్వమత సామరస్యం, సమధర్మం భారత రాజ్యాంగ స్ఫూర్తి అయిన సెక్యులరిజానికి చేరువైనది. పరివార్ శక్తులు ఆయన వ్యాఖ్యలపై వ్యతిరేకంగా స్పందించిన తర్వాత ఇక భగవత్ కిమ్మనలేదు. ప్రధాని మోదీ గాని, హోమ్ మంత్రి అమిత్ షా గాని నోరు విప్పలేదు అంటే వారు కూడా మోహన్ భగవత్ మాటను గౌరవించడం లేదనుకోవాలి.

1991 నాటి ప్రార్ధనా మందిరాల చట్టంపై తన తీర్పు వెలువడే వరకు మసీదుల కింద మందిరాలున్నాయని వాదిస్తూ వాటిపై సర్వే జరిపించాలని కోరే వ్యాజ్యాలను అనుమతించరాదని దేశంలోని కోర్టులన్నిటికీ సుప్రీంకోర్టు డిసెంబర్ 13న ఆదేశాలు జారీ చేసింది. రాజ్యాంగంలోని సమానత్వ హక్కును, 'సౌభ్రాత్రం' అనే పదాన్ని గమనిస్తే సెక్యులరిజం రాజ్యాంగ ప్రధాన లక్షణమని బోధపడుతుంది అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. సెక్యులరిజం ఎల్లప్పుడూ రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో భాగమేనని ధ్రువపరిచింది. రాజ్యాంగ పీఠిక నుంచి సోషలిస్ట్, సెక్యులర్ పదాలను తొలగించాలని వేసిన కేసులను గత నవంబర్ 25న కొట్టివేస్తూ ఈ అభిప్రాయాన్ని ప్రకటించింది.

దేశంపై హిందూ రాజ్యాన్ని, హిందూ సంస్కృతిని రుద్దాలన్నది ఆర్ఎస్ఎస్ లక్ష్యమని సర్దార్ వల్లభభాయ్ పటేల్ స్వయంగా అన్నారు. అటువంటి సంస్థ అధినేత చేసిన మతసామరస్య ఉద్బోధ వెనువెంటనే అపహాస్యం పాలుకావడం ఆశ్చర్యపోవలసిన విషయం కాదు. వాస్తవానికి నిజమైన హిందూమతావలంబులు ఎవ్వరూ హిందుత్వ మోదీత్వ శక్తుల మతవైరతత్వాన్ని మెచ్చరు. దేశంలో ఇంతకాలంగా భిన్న మతస్థుల మధ్య సహజీవన సామరస్యాలు సురక్షితంగా కొనసాగాయంటే అది ఇక్కడి బహుళత్వ సంస్కృతి గొప్పదనమే. దానిని వమ్ము చేయడానికి జరుగుతున్న కుట్ర కొంతైనా ఆగుతుందేమోనన్న ఆశ కల్పించిన భగవత్ ఉద్బోధకు ఈ గతి పట్టడం బాధాకరం. ప్రజల్లో ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పట్ల గౌరవ అభిమానాలను పెంచడానికి ప్రజాస్వామిక శక్తులు పునరంకితం కావడమొక్కటే శరణ్యం.

**జి. శ్రీరామమూర్తి**
**సీనియర్ జర్నలిస్ట్**

# సినిమా ఒక విచిత్రమైన సరుకు!

నిన్నటి డిసెంబరు నెలాఖరులో, ఆ సంవత్సరంలో వచ్చిన సినిమాలు ఎన్నోబీ అవి ఎన్ని కోట్లు వసూలు చేశాయోబీ ఎన్ని సినిమాలు ఘోరంగా దెబ్బతిన్నాయోబీ ఏ హీరో రేటు ఎన్ని కోట్లుగా పెరిగిందో%-% వగైరా వగైరా వార్తలూ, లెక్కలూ పత్రికల్లోనూ, టీవీ చానళ్ళలోనూ వచ్చాయి. 2024వ సంవత్సరంలో దాదాపు 160 తెలుగు సినిమాలు విడుదలయ్యాయట! వాటిల్లో ఒక పదో, పదకొండో మాత్రమే బ్రహ్మాండంగా ఆడి, భారీ వసూళ్ళు సాధించాయట! ఒక సినిమా 300 కోట్లు! ఇంకోటి 500 కోట్లు! మరొకటి 1000 కోట్లు! ఒక సినిమా అయితే, 1800 కోట్లు వసూలు చేసిందట! కానీ, బొత్తిగా ఆడని, పెట్టిన పెట్టుబడిలో కనీసం కూడా రాని, సినిమాలే ఎక్కువట! అలా నష్టపోయిన నిర్మాతలు ఎందరోనట! ఒక నిర్మాత, గుండెపోటు వచ్చి ఆస్పత్రి పాలయ్యాడనీబీ ఇంకో నిర్మాత, ఉన్న ఆస్తులన్నీ అమ్మేసుకుని అప్పులు తీర్చి బికారి అయ్యాడనీబీ మరొక నిర్మాత ఇంటి ముందు, సినిమాకి అప్పులిచ్చిన వాళ్ళు ధర్నా చేశారనీ%-% ఇలాంటి వార్తలు కూడా విన్నాం. ఈ మధ్య సినిమాలు తియ్యడానికి అప్పులిచ్చేవాళ్ళు (ఫైనాన్షియర్లు) ఆ నిర్మాతలకి సంబంధించిన ఆస్తుల పత్రాలు ముందే తీసుకుని పెట్టుకుంటున్నారట!

కొన్ని సినిమాలే బాగా ఆడడమూ, ఎక్కువ సినిమాలు ఆడకపోవడమూ అనే దానికి %-%కథ, దర్శకత్వం, నటన, సంగీతం, పబ్లిసిటీ వంటి %-%అనేక కారణాలుంటాయి. అవన్నీ ఇక్కడ చర్చించలేం. ఒక ముఖ్యకారణం మాత్రం, పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో, ఏ ఒక్క సరుకుకి సంబంధించీ కూడా, ఆ సరుకుని తయారు చేయించే పరిశ్రమ దారులకు, ఒక ఉమ్మడి ప్లాను అంటూ ఉండకపోవడం! ఎందుకంటే, ప్రైవేటు పెట్టుబడిదారులు %-%వాళ్ళు సబ్బుల పెట్టుబడిదారులైనా, సినిమాల పెట్టు బడిదారులైనా %-% ఎవరికి వారు, తమ సరుకుల్ని పెద్ద ఎత్తున అమ్ముకోగలమనుకుంటారు. ఉదాహరణకి, ఒక ప్రాంతంలో ఉన్న జనాభాకి ఎన్ని సబ్బులు అవసరమో, ఆ సంఖ్యకి కొంచెం అటూ ఇటూగా, వాటిని తయారు చేయించరు. వంద సబ్బులు అవసరమైన చోట, వెయ్యి సబ్బులు తయారు చేయిస్తే, వాటిని వాడేవాళ్ళెవరు? సినిమాలైనా అంతే! జనాలు నెలకి ఒక కొత్త సినిమా చూస్తారనుకుంటే, పది పన్నెండు కాకుండా, ఏకంగా 160 సినిమాలు తీస్తే, ఎంత బాగున్నా, ఎన్నని చూస్తారు? దీన్నే 'అమితోత్పత్తి' అంటారు. పెట్టుబడిదారీ సమాజానికి ఉన్న ఈ లక్షణాన్ని 'అంటువ్యాధి'గా వర్ణిస్తాడు మార్క్సు. మార్కెట్‌లోకి, అవసరాన్ని మించి కుప్పలు తెప్పలుగా సరుకులు వచ్చి పడుతోంటే, అన్నిటికీ ఒకే రకమైన డిమాండు ఉండదు గదా!

సినిమా తియ్యడానికి, 'పెట్టుబడి' పెట్టడమూ, 'లాభాలు' సంపాదించడమూ జరుగుతుంది కాబట్టి, సినిమా కూడా పెట్టుబడిదారీ పరిశ్రమే. 'సినిమా ప్రదర్శన' ఒక 'అమ్మకం సరుకు.' టిక్కెట్లు కొని, సినిమాని చూడడం అంటే, అది ఆ సరుకుని కొనడమే. అన్ని సరుకుల తయారీలో లాగే, సినిమా అనే సరుకు తయారీలో కూడా కావలిసినవి రెండు. 1) ఉత్పత్తి సాధనాలు (కెమెరాలూ, మేకప్ సామాన్లూ, బట్టలూ, సెట్టింగులూ వగైరాలు). 2) ఉత్పత్తిదారులు (డైరెక్టర్లూ, నటీనటులూ, టెక్నీషియన్లూ, వగైరాలు).




అయితే, ఈ ఉత్పత్తిదారుల్లో రచనా, డైరెక్షనూ, నటనా, సంగీతమూ %-% వంటి 'కళాత్మక నైపుణ్యాలు' కొన్ని అవసరం అవుతాయి. కుండల్ని తయారు చెయ్యడంలోనూ, చెప్పుల్ని కుట్టడంలోనూ కూడా నైపుణ్యాల్లో తేడాలు ఉంటాయి. అటువంటి వస్తువుల్ని తయారుచేసే శ్రమల కన్నా, రచనా, గానం, నటనా %-% వంటి నైపుణ్యాల విషయాలు వేరు. వీటికి 'కళ' అనే ఒక వేరే లక్షణం కలుస్తుంది. సినిమా వంటి పరిశ్రమలు 'నిజం కళల్ని' వదిలేసి, 'వ్యాపార కళల్ని' పడతాయి!

ఏ 'సరుకు' విషయంలో అయినా, దాని తయారీకి అవసరమయ్యే పాత%-%కొత్త 'శ్రమల మొత్తమే, దాని విలువ'. ఆ సరుకుని అమ్మితే వచ్చే డబ్బు, ఆ సరుకు 'విలువే.' సప్లై, డిమాండ్లని బట్టి, ఏదైనా మార్పు జరిగితే, ఆ 'విలువ' కన్నా, అమ్మకం ధర, కొంత తగ్గడమో, పెరగడమో జరుగుతుంది. 'సినిమా'ని కూడా ఒక 'అమ్మకం సరుకు'గానే అర్థం చేసుకోవాలి. ఒక సినిమాని తయారుచెయ్యడానికి, 'ఉత్పత్తి సాధనాల ఖర్చు'ని, 'లక్ష' అనుకుందాం. డైరెక్టర్ నించీ, లైట్ బాయ్ వరకూ తీసుకునే ఛార్జీల ఖర్చుని, '2 లక్షలు' అనుకుందాం. (ఉదాహరణ తేలిగ్గా ఉండడం కోసం 'లక్ష' అనే అతి చిన్న మాట వాడుతున్నాం. అసలైతే, సినిమాలు తీయడానికి యాభై లక్షలు తక్కువ కాకుండా, వెయ్యి కోట్ల వరకూ ఖర్చు పెడతారట!) ఆ సినిమా కోసం ఖర్చులు పెట్టిన నిర్మాతకి వచ్చిన లాభాన్ని, '1 లక్ష' అనుకుందాం. నిర్మాత చేతికి వచ్చేది లాభం! అంటే, ఆ సినిమా ప్రదర్శనలు పూర్తి అయ్యేటప్పటికి, దాని వల్ల మొత్తం రావలిసిన డబ్బుని, ఈ ఉదాహరణలో 4 లక్షలు అనుకోవాలి. అందులో నించి 'ఉత్పత్తి సాధనాల మొదటి లక్షని' తీసేస్తే, మిగిలిన 3 లక్షలూ, ఆ సినిమా తయారీ కోసం శ్రమలు చేసిన నటులతో కలిసి, మిగతా శ్రామికులందరిదీ అవుతుంది.

ఉదాహరణకి, 4 లక్షల ఖర్చుతో తయారైన ఒక సినిమాకి, 'డిమాండ్' పెరిగిపోయి, ఎక్కువ మంది చూసి, ఎక్కువసార్లు చూసి, దానికి మొత్తం మీద 1 కోటి డబ్బు వచ్చిందనుకుందాం. ఆ డబ్బు ఎక్కడి నించి వచ్చినట్టు? ఆ సినిమా తయారుకావడానికి జరిగిన రకరకాల శ్రమల నించే వచ్చినట్టు. ఆ సినిమా వల్ల 1 కోటి డబ్బు వచ్చిందంటే, ఆ కోటిలో నించి, 'ఉత్పత్తి సాధనాల' లక్షని తీసివేస్తే, ఇంకా మిగిలే 99 లక్షలూ, ఆ సినిమా తయారీలో శ్రమలు చేసిన కార్మికుల 'శ్రమ విలువే!' కానీ, ఆ శ్రమ విలువ రెండు భాగాలుగా ఉంటుంది. ఒకటి: సినిమా తీయడానికి అవసరమైన శ్రమలు చేసిన వారికి (లైట్ బోయ్ నించీ సూపర్ స్టార్ వరకూ అనేక మందికి) ఇచ్చిన జీతభత్యాలు. రెండు: ఆ శ్రామికులు, తాము జీతాలుగా పొందిన దానికన్నా అదనంగా చేసే శ్రమ విలువ. (అదే అదనపు విలువ! దాన్ని పెట్టుబడిదారుడు 'లాభం' అంటాడు.)

ఇక్కడ ఒక ప్రశ్న వస్తుంది. సినిమాకి డిమాండ్ పెరిగి, ఎక్కువ టిక్కెట్లు అమ్ముడై, ఆ రకంగా వచ్చిన డబ్బు, ఎన్ని కోట్లు వస్తే, అన్ని కోట్లూ, సినిమా కార్మికుల శ్రమ విలువే అవుతుందా? ఈ విషయం గురించి వివరంగా చర్చించడానికి ఇక్కడ చోటు చాలదు. క్లుప్తంగానే చూడగలం! ఒక నటి గానీ, నటుడు గానీ, డైరెక్టర్ గానీ, ఎక్కువ డిమాండ్‌తో పదేసి లక్షల్లో, కొన్ని కోట్లో తీసుకున్నారనుకుందాం. అది వాళ్ళ 'ధర' అన్నమాట! అలా తీసుకుంటే, వాళ్ళు ఎంత ఎక్కువ తీసుకుంటే, ఆ ఎక్కువ అంతా, వాళ్ళ శ్రమ విలువేనా?%-% దీనికి జవాబు, 'కొంతవరకూ అవును', 'కొంతవరకూ కాదు' అని! పెట్టుబడిదారీ సమాజం మొత్తంలో, అనేక సరుకుల తయారీ కోసం జరిగే శ్రమల విషయంలో, జనరల్ సూత్రంగా చూస్తే, ఇది నిజమే! కానీ, మార్క్సు వివరించినట్టు కొన్ని ప్రత్యేక సందర్భాలలో "విలువ పరిమాణానికీ, డబ్బు రూపంలో దాని వ్యక్తీకరణకీ మధ్య" పొంతనే వుండదు ('ఇన్ కన్సిస్టెన్సీ'). ఈ పాయింటుని వివరించడానికి, మార్క్సు, 'పరువు, ప్రతిష్ఠ' అనే విషయాల్ని ఉదాహరణగా తీసుకుంటాడు, ఇలా: "డబ్బు అనేది, సరుకుల విలువల రూపం మాత్రమే అయినప్పటికీ, ధర అనేది విలువను బొత్తిగా వ్యక్తం చెయ్యకపోవచ్చు. 'అంతరాత్మ, గౌరవం' (కీర్తీ, పరువు ప్రతిష్ఠలూ) వగైరాలు, తమంత తాముగా సరుకులు కానప్పటికీ, వాటి యజమానులు, వాటిని అమ్మకానికి పెట్టడం సాధ్యమే! ఆ రకంగా వాటి ధర వల్ల అవి సరుకుల రూపం ధరిస్తాయి. కనుక, విలువ అనేది లేని వస్తువులకు సైతం ధర అనేది వుండవచ్చు. అటువంటి సందర్భాలలో, ధర అనేది... ఊహాత్మకం!" (కాపిటల్%-%1, 'సరుకులూ, డబ్బూ' చాప్టరులో.)

మార్క్సు వివరణని, సినిమాలకి అన్వయించి చూద్దాం. ఉదాహరణకి, ప్రేక్షకుల్లో 'గౌరవాన్ని' (అభిమానాన్ని) సంపాదించిన%-%అంటే, డిమాండు ఉన్న%-%ఒక హీరో చేసే నటన అనే శ్రమకీ, దానికోసం అతను తీసుకునే కోట్ల డబ్బుకీ పొంతన ఉండదు. అతను, తన పట్ల ప్రేక్షకులకు ఉన్న అభిమానానికి కూడా ఒక ధర పెట్టి, దాన్ని ఒక సరుకుగా అమ్మకానికి పెడతాడన్నమాట! అందుకే, 2024 సంవత్సరంలో, తెలుగు సినిమాల్లో హీరోలు కొందరు 30 కోట్లూ, కొందరు 50, కొందరు 100, కొందరు 200 కోట్లూ తీసుకున్నారట! ఈ మధ్య విడుదలై, తొక్కిసలాట జరిగిన సినిమాలో, హీరో 350 కోట్లు తీసుకున్నాడని ఒక వార్త. ఇది నిజమైనా కాకపోయినా, ప్రేక్షకుల్లో డిమాండు ఉన్న హీరోలు, కోట్లలో డబ్బుని డిమాండ్ చేస్తారనేదాన్ని నమ్మకుండా ఉండనక్కరలేదు. 'డిమాండ్ల' పేరుతో, తాము చేసే 'నటన' అనే శ్రమకి, లక్షలూ, కోట్లూ సంపాదించే పెద్ద పెద్ద సినిమా నటీనటులందరినీ 'శ్రమ దోపిడీ వర్గం'లో జమ కట్టెయ్యవచ్చు! కారణం, వాళ్ళ ఆస్తులూ, అహంకారాలూ, విలాసాలూ, వ్యసనాలూ!

హీరోలూ, హీరోయిన్లూ, డైరెక్టర్లూ, సినిమాల కోసం చేసే శ్రమకీ, ఆ శ్రమకి బదులుగా తీసుకునే కోటానుకోట్ల డబ్బు రాశులకీ, ఏ సంబంధమూ లేని పరిస్థితే, సినిమాని, మిగతా సరుకుల ప్రపంచం నించీ భిన్నమైన, ప్రత్యేకమైన, ఒక విచిత్రమైన సరుకుగా చేస్తుంది!

తెలంగాణ సేన

శుక్రవారం ,10, జనవరి, 2025

# యువత వ్యాపారంలో రాణించాలి : నర్సారెడ్డి



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన హసన్ ఫర్నిచర్ షాప్ గురువారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ యువత వ్యాపారంలో రాణించాలని గజ్వేల్ వ్యాపారానికి అనుకూల ప్రాంతమని నూతనంగా ఏర్పాటుచేసిన ఫర్నిచర్ యజమాని ఇర్ఫాన్ హాసన్ కు శుభాకాంక్షలు తెలిపారు, వినియోగదారుల మన్నన పొందే విధంగా వ్యాపారం కొనసాగించాలని అన్నారు, అనంతరం ఫర్నిచర్ యజమాని హసన్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్నిచర్ షాప్ లో అన్ని రకాల ఫర్నిచర్ సరసమైన ధరలో లభించును అని మాకు సొంతంగా ఫర్నిచర్ తయారీ కంపెనీ ఉన్నదని, అందువల్ల తక్కువ ధరలో నాణ్యమైన ఫర్నిచర్ అమ్మడం జరుగుతుందని, వినియోగదారులు కోరుకున్న విధంగా ఫర్నిచర్ తయారుచేసి ఇస్తామని ఈ అవకాశాన్ని గజ్వేల్ మరియు చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, అజార్, అశోక్ రెడ్డి, రవి, అహ్మద్ మిరాజ్, మహమూద్ అహ్మద్, షేక్ మహమ్మద్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు

# మృతి చెందిన రామయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ నాయకులు



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్

కన్నాయిగూడెం : బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాలమేరకు కన్నాయిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినా తిప్పనపల్లి రామయ్య ఇటీవలే మృతి చెందగా ఈరోజు దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలు మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి 10వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీరివెంట %దీ=ూ% పార్టీ మండల నాయకులు కావిరి చిన్నికృష్ణ పూజారి కిషోర్ మఠం వెంకటేష్ కన్నాయిగూడెం యూత్ అధ్యక్షులు అశోక్, అంజన్ రావు, సింగారం గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డం నరేందర్ %ంఎ% సెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య, కటం రెడ్డి, కాకుల నరేష్, బెల్ల బుచ్చయ్య, కొలిపాక లక్ష్మినారాయణ, తొంగలి రాంబాబు, మంచాల రామారావు, పూజారి వీరయ్య, %ు% రామారావు, %ూ% లక్ష్మణ్, సందీప్, తిప్పనపల్లి మహేష్, లక్సయ్య, నవీన్ కుటుంబ సభ్యులు తదితరులు పాలుగోన్నారు.

# జాడి సమ్మయ్య వారి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



కొత్తగూడ తెలంగాణ సేన

మండలంలోని రాంపూర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబం కు చెందిన జాడి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో కాలం చెందారు వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించి వాళ్ళ కుటుంబానికి సానుభూతిని తెలిపి 5,0000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దారం భూపాల్, ఈసం స్వామి మాజీ సర్పంచ్,మాజీ ఉప సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్, ఇర్ప సారంగపాణి మాజీ సర్పంచ్,గొంది రాజు రామటెంకి మల్లయ్య సీనియర్ నాయకులు,రాళ్లబండి చారి ఎన్రోలర్ బంగారి యాకయ్య, మచ్చ సూరయ్య, మచ్చ రవి , బండ సారంగపాణి, దారం యాకబాబు చెన్నూరి మహేందర్ తదితరులు గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు

# చండూర్ మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

చండూరు, జనవరి-09, తెలంగాణ సేన న్యూస్:



చండూరు మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్త ఆంజనేయులు గౌడ్ ప్రధాన కార్యదర్శి వర్కాల కిరణ్ కుమార్ ,కోశాధికారి తుమ్మల ఆంజనేయులు కుటుంబ భరోసా ఇంచార్జ్ నల్ల స్వామి గౌడ్ ఎన్నికైనందున, చండూరు భారత్ చంద్ర గార్డెన్ లో నల్గొండ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి పుట్ట మోహన్ రెడ్డి హాజరై ఎన్నకయిన వారికి ప్రమాణస్వీకారం జరిపించి, నియామక పత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న పాల్గొన్నారు, ఫోటో గ్రాఫర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ... నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ శ్రేయస్సు కొరకు తమ వంతు తోడ్పాటు ఉ ంటుందని, సంఘం కోసం తన వంతుగా స్థల సేకరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... చండూరు మండలం అసోసియేషన్ ఫోటోగ్రాఫర్ల సంఘ శ్రేయస్ కొరకు తోడ్పాటు చేసుకుంటూ ముందంజలో నడపపి,మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ గౌరవ సలహాదారులు పున్న రామకృష్ణ గారు, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముషం లక్ష్మణ్ నేత ,కుటుంబ భరోసా జిల్లా ఇంచార్జ్ నక్క జానయ్య, వైస్ కోశాధికారి గుమ్మడవెల్లి శ్రీను ,జిల్లా మీడియా చైర్మన్ అవురోజు మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు మొగుదాల వెంకటేశం,చండూర్ మండల సీనియర్ ఫోటోగ్రాఫర్లు నాగరాజు,గంగాధర్,అజంతా చారి,యాదయ్య,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కోసం పథకంపై రైతులకు అవగాహన

కొత్తగూడ తెలంగాణ సేన



గౌరవ ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ, ఏటురునాగారం గారి ఆదేశానుసారం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్ ఆధ్వర్యంలో పీ ఎం కుసుం(%ూవీ ఖఖూఖవీ%) పథకం పై రైతులకు అవగాహన కల్పించాలని గురువారం కొత్తగూడ పాఠశాల సమావేశ మందిరం నందు పేసా మొబిలైజర్ లకి సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. దీనిలో భాగంగా ఈ యొక్క సమావేశంలో 4 ఎకరాలు కలిగి %=శీటతీ% పట్టా లేదా రెవెన్యూ పట్టా కలిగి, సబ్ స్టేషన్ కి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములను 25 సంవత్సరాలకు లీజుకు తీసుకొని లీజుకు తీసుకున్నటువంటి భూమి ఎకరానికి సంవత్సరమునకు గాను 12500 రూపాయలు చెల్లించటం జరుగును అని తెలియజేసినారు. ఆ యొక్క భూమిలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పటం జరుగుతుందని సూచించడం జరిగింది. ఈ విధంగా నెలకొల్పిన సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఈ పథకం కు ఆసక్తి కలిగిన %=శీటతీ% లేదా రెవెన్యూ పట్టా కలిగినటువంటి రైతులు మరిన్ని వివరాల కోసం ఐటీడీఏ ఎటునాగారం కార్యాలయం నందు సంప్రదించగలరని తెలియజేసినారు గుగులోత్ దేశిరామ్ గారు డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్. తహసీల్దార్ కొత్తగూడ వీణూ% కొత్తగూడ-ూణూ% భాస్కర్ కొత్తగూడ, ధరవత్ సారయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తగూడ , విద్యుత్ శాఖ %ూజు% లు , కొత్తగూడ, గంగారం, గూడూరు, అయోధ్య పురం పాల్గొన్నారు. ఆదివాసీ సంఘాల ప్రతినిధులు ఆగబోయిన రవి, పూనెం సందీప్ కుమార్, శ్రీ కొమరం ప్రభాకర్ పైసా జిల్లా కోఆర్డినేటర్, మాజీ %వీూ% లు ఈసం సమ్మయ్య, దారం స్వామి, మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి , మహబూబాబాద్ జిల్లాల కొత్తగూడ, గంగారం, గూడూరు, గార్ల, బయ్యారం మండలాల పెస మొబిలైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ నారాయణపురం మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన సుర్వి రాజు గౌడ్‌కి హార్దిక శుభాకాంక్షలు



భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా క్రియాశీల సభ్యులు మరియు బూత్ అధ్యక్షుల అందరివి అభిప్రాయాలు స్వీకరించి సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షునిగా అల్లందేవిచెర్వు గ్రామానికి చెందిన సుర్వి రాజుగౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యునిగా చిమిర్యాల గ్రామానికి చెందిన దాసోజు వెంకటాచారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయనీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్గొండ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ కట్టా సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సంహరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, జిల్లా నాయకులు భాస్కర నర్సింహ్మా, వంగరి రఘు, జక్కర్తి బిక్షం, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, నందగిరి జగత్ కుమార్ గౌడ్, వివిధ మోర్చాల నాయకులకు, పార్టీ సీనియర్ నాయకులకు, మండల అధ్యక్షుని ఎన్నికలలో భాగంగా జరిగినటువంటి అభిప్రాయ సేకరణలో తనకు మద్దతుగా నిలిచి అఖండ మెజారిటీనిచ్చిన పార్టీ క్రియాశీల సభ్యులకు, బూత్ అధ్యక్షులకు మరియు కార్యకర్తలందరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సంస్థాన్ నారాయణపురం మండలం లోని 31 గ్రామాలలోని కార్యకర్తలందరిని కలుపుకొని వారి సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.

# ప్రజలకు సేవలు అందించడమే మా పోలీస్ కర్తవ్యం

**ప్రజల అభిప్రాయాలకు పోలీస్ లు విలువ ఇస్తాం**

**ఏటూరునాగారం ఏఎస్పీ**



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్

ఏటూరునాగారం : తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం పోలీస్లు ప్రజల అభిప్రాయాన్ని విలువ ఇవ్వడం జరుగుతుంది అనే పోస్టర్ ను ఏటూరునాగారం సబ్ డివిజన్ కేంద్రం లో గురువారం ఆవిష్కరించారు. ములుగు జిల్లా ఏస్పీ శబరిష్ ఏటూరునాగారం ఏస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు ఏటూరునాగారం అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు మెట్ట మొదటి సరిగా తెలంగాణ సేవలపై ప్రజల అభిప్రాయం సేకరణ పోస్టర్ ను స్థానిక ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ లు అందిస్తున్నా సేవలపై ప్రజల్లో నెలకొన్న అభిప్రాయాలు తెలియజేయడం కోసం క్యాఆర్ కోడ్ ను ప్రజలకు అందుబాటులో తీసుకోవడం జరిగిందన్నారు. తమతమ అభిప్రాయాలను క్యాఆర్ కోడ్ ద్వారా తెలియజేలని సూచించారు. ప్రజల సమస్యేలే పరిష్కారం ధ్యేయంగా పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, ఎస్ఐ కృష్ణప్రసాద్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశుమందిర్ లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకున్నారు .స్వయంగా విద్యార్థులే తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించారు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై విద్యార్థులు తయారుచేసిన పలు రకాల వంటలు చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాల కరస్పాండెంట్ హరిణ పవన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు జంక్ ఫుడ్ అలవాటై పోశకాలున్న ఆహారాన్ని మర్చిపోతున్న ప్రస్తుత తరుణంలో సాంప్రదాయ వంటకాల ప్రాధాన్యతను తెలిపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఎన్ సి సి విద్యార్థులు



శాలిగౌరారం జనవరి 9:

శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్ లో గురువారం %చీజజ% పరేడ్ కార్యక్రమంలో భాగంగా%చీజజ% విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.పరేడ్ ఇంఛార్జి రాజు, స్కూల్ %చీజజ% ఇంచార్జీ కాసు సంధ్యారాణి, ఆంగ్ల ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు, మొక్కలు నాటడంతో పాటు మొక్కల సంరక్షణకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. వీరితోపాటు ఉపాధ్యాయులు కుక్కడపు శ్రీనివాసు, కేతేపల్లి శ్రీను, దామెర్ల కృష్ణయ్య, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# భారతీయ జనతా పార్టీ గట్టుప్పల్ మండల అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన రావుల ఎల్లప్ప




నల్లగొండ జిల్లా, గట్టుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన రావుల ఎల్లప్ప గారిని నియమించడం జరిగినది. ఈ సందర్భంగా ఏల్లప్ప మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు తను ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి గారికి, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ గారికి, జిల్లా నాయకులకు, శక్తి ఇంచార్జిలకు కేంద్ర బూత్ అధ్యక్షులకు మరియు బీజేపీ మండల కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్రంలోనే బెస్ట్ గార్డెన్ అవార్డు అందుకున్న మహబూబాబాద్ ఐ డి ఓ సి గార్డెన్ ఇప్పుడు అటువైపు చూడాలేని పరిస్థితి ఎడారిగా మారినా గార్డెన్

మహుబాబాద్ టౌన్ తెలంగాణ సేన
జనవరి 9



మహబూబాద్ జిల్లా కలెక్టరేట్లోని గార్డెన్ కు గత కలెక్టర్ కు బెస్ట్ అవార్డు వచ్చింది కానీ ఇప్పుడు అదే గార్డెన్, ఎండిపోయిన చెట్లతో అపరిశుభ్రతగా దర్శనమిస్తున్నాయి సరైన గార్డెన్ లేక గార్డెన్ మొత్తం కూడా సరైనటువంటి నీరు లేక శుభ్రం పరిచే వాళ్ళు లేక ఎండిపోతుంది గార్డెన్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల గార్డెన్ మొత్తం కూడా మొక్కలను ప్రకృతి అహ్లాదకరంగా ఉండాల్సింది పోయి ఎండిపోయిన మొక్కలతో దర్శనమిస్తుంది దీనికి సంబంధించిన టెండర్దారుడు ఐదు మంది సిబ్బందితో పని చేయాల్సినటువంటి సందర్భంలో పని చేయించకుండా నలుగురినే పెట్టుకోని ఐదుగురి పేర్ల మీద జీతాలు తీసుకుంటున్నాడని ప్రజలు అనుకుంటున్నారు కాబట్టి దీనికి సంబంధించిన జిల్లా అధికారులు టెండర్ ని రద్దుచేసి కొత్త వారికి ఇవ్వాలని మళ్లీ మహుబాద్ ఐడి పోసి గార్డెన్ కు బెస్ట్ అవార్డు వచ్చేలాగా మరో కొత్త టెండర్ కి ఇవ్వాలని పూర్వ వైభవం తీసుకురావాలని మాదిగ జేఏసీ నాయకులు మొలకల నరేష్ డిమాండ్ చేశారు

# బిజినెస్



## స్టాక్ మార్కెట్‌లో ఐదో రోజూ పతనం

- మదుపర్లకు నష్టాలే నష్టాలు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజూ పతనమయ్యాయి. ఈరోజు (జనవరి 9న) రోజున విస్తృత ఆధారిత విక్రయాల మధ్య స్టాక్ మార్కెట్ క్షీణించింది. గ్లోబల్ మార్కెట్ల బలహీనత కూడా దేశీయ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడిని పెంచింది. దీంతో %దీూజు% సెన్సెక్స్ ఇండెక్స్ 528.28 పాయింట్లు తగ్గి 77,620.21 వద్ద ముగిసింది. అలాగే నిఫ్టీ 162.45 పాయింట్లు పడిపోయి 23,526.50 వద్దకు చేరుకుంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీలు కూడా వరుసగా 331, 525 పాయింట్లు నష్టపోయాయి. దీంతో మదుపర్లు కొన్ని గంటల్లోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు.

**భారీగా పడిపోయిన ఈ స్టాక్స్**

ఎల్‌అండ్‌టీ, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, టాటా స్టీల్, ఎస్‌బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు రెడ్‌లో కొనసాగాయి. ఈ క్రమంలో నిఫ్టీ 50 ఇండెక్స్‌లో 50 షేర్లలో 33 షేర్లు నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి. ఈ నేపథ్యంలో నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.55 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.92 శాతం పడిపోయాయి. సెక్టార్లలో నిఫ్టీ రియల్టీ ఇండెక్స్ 2 శాతం క్షీణించగా, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 1 శాతం వరకు తగ్గింది. నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, నిఫ్టీ ఐటీ సూచీలు 0.9 శాతం వరకు పతనమయ్యాయి.

**మరోవైపు ఈ స్టాక్స్ కూడా..**

%దీూజు%లో బాలాజీ అమీన్స్ ం12%, ఆల్కైల్ అమీన్స్ ం11%. మారికో ం5, ఆర్తి ఇండస్ట్రీస్ ం4% టాప్ గెయినర్లుగా ఉన్నాయి. అదే సమయంలో ఏజిస్ లాజిస్టిక్స్ -6%, కళ్యాణ్ జ్యువెలర్స్ -6%, ఆయిల్ ఇండియా -5%, పీసీబీఎల్ -5% క్షీణించాయి. %ూ=ఖీ% లిమిటెడ్ ం17%, నవీన్ ఫ్లోరిన్ ం10%, %×+ూ% ం6%, స్విగ్గీ ం3% జంప్ చేశాయి. ఉదయం సెన్సెక్స్ 78,206 వద్ద ప్రారంభమైనప్పటికీ, ఆపై 77,880 స్థాయికి పడిపోయింది. ఇదే సమయంలో నిఫ్టీ 23,674 వద్ద ప్రారంభమై 23,607 స్థాయికి పడిపోయింది. బ్యాంక్ నిఫ్టీ 49,712 స్థాయి వద్ద ప్రారంభమైంది. కానీ 49,486 స్థాయి వద్ద దిగజారింది.

**మరోవైపు గోల్డ్ రేటు..**

క్రూడాయిల్ ఒక శాతం తగ్గి 77 డాలర్ల దిగువకు చేరింది. బంగారం ధర %వి%10 పెరిగి %వి%2675కి చేరుకోగా, వెండి వరుసగా ఐదవ రోజు %వి%31 వద్ద బలంగా ఉంది. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర రూ. 200 పెరిగి రూ.77,700 వద్ద, వెండి ధర రూ.100 పెరిగి రూ.91,000 వద్ద ముగిసింది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో రాగి మినహా అన్ని మూల లోహాలు బలహీనంగా ఉన్నాయి. %ూవీజు%లో, జింక్ 4 నెలల్లో కనిష్ట స్థాయికి పడిపోయింది. రెండున్నర సంవత్సరాలలో ఇది కనిష్ట స్థాయికి దారితీసింది.

## 2030 నాటికి 17 కోట్ల కొత్త జాబ్స్

-.. ఫ్యూచర్ జాబ్స్ నివేదికలో



వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్కూడా 'ఫ్యూచర్ జాబ్స్ రిపోర్ట్-2025'లో కీలక విషయాలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో 2030 నాటికి 17 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని తెలిపింది. దీంతోపాటు 9.2 కోట్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి రావచ్చని వెల్లడించింది. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోవడంలో భారతీయ కంపెనీలు ప్రపంచాన్ని అధిగమించేందుకు సిద్ధంగా ఉన్నాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తాజా ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ నివేదిక ప్రకారం భారతీయ కంపెనీలు ఏఐ, రోబోటిక్స్, ఎనర్జీ టెక్నాలజీల వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.

**ఏ ఉద్యోగాలు హిట్**

నివేదిక ప్రకారం 35% భారతీయ కంపెనీలు సెమీకండక్టర్లు, కంప్యూటింగ్ టెక్నాలజీ తమ వ్యాపారాన్ని పూర్తిగా మార్చగలవని విశ్వసిస్తున్నాయి. అయితే ఈ సంఖ్య ప్రపంచవ్యాప్తంగా 20% మాత్రమే. అదేవిధంగా 21% భారతీయ యజమానులు క్వాంటం, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ముఖ్యమైనవిగా భావిస్తారు, ఇది ప్రపంచంలోని 12%గానే ఉంది. బిగ్ డేటా, %ూ×%, మెషీన్ లెర్నింగ్, సైబర్ నిర్వహణ వంటి ఉద్యోగాలు భారతదేశంలో వేగంగా వృద్ధి చెందుతాయని తెలిపింది. ఇవి భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ట్రెండ్‌లకు సరిపోతాయని చెప్పింది. టాలెంట్ కొరతను ఎదుర్కొనేందుకు భారతీయ కంపెనీలు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నాయని ప్రస్తావించింది.

**భారతదేశంలో %ూ×% నైపుణ్యాలకు డిమాండ్**

67% కంపెనీలు కొత్త, విభిన్న టాలెంట్ పూల్స్‌పై దృష్టి సారిస్తున్నాయి. 30% కంపెనీలు డిగ్రీ షరతును తొలగించి నైపుణ్యాలకు ప్రాధాన్యతనిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ గణాంకాలు వరుసగా 47%, 19%గా ఉన్నాయి. %ూ×% నైపుణ్యాల డిమాండ్‌లో భారతదేశం, అమెరికా అగ్రస్థానంలో ఉన్నాయి. కానీ వ్యత్యాసం ఏమిటంటే అమెరికాలో ప్రజలు దాని అధ్యయనంపై ఆసక్తి చూపుతున్నారు. అయితే భారతదేశంలో కార్పొరేట్ కంపెనీలు తమ ఉద్యోగులకు %ూ×% నేర్పించడానికి పెట్టుబడి పెడుతున్నాయి.

**2030 నాటికి భారతదేశంలో ఏమి మారుతుంది?**

2030 నాటికి డిజిటల్ టెక్నాలజీల విస్తరణ, వాతావరణ చర్యలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారతదేశంలో ఉద్యోగాలను పునర్నిర్మించగలవని నివేదిక సూచిస్తుంది. ఇది కాకుండా భారతదేశ యువత జనాభాకు ప్రధాన సహకారం ఉంటుంది. నివేదిక ప్రకారం రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ శ్రామిక శక్తిలో మూడింట రెండు వంతుల మంది భారతదేశం, ఆఫ్రికా వంటి ప్రాంతాల నుంచి ఉంటారు.

**ప్రపంచంలో ఉద్యోగాల పరిస్థితి**

నివేదిక ప్రకారం 2030 నాటికి 170 మిలియన్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఇదే సమయంలో 92 మిలియన్ల ఉద్యోగాలు కూడా కోల్పోతారు. అంటే 78 మిలియన్ల కొత్త ఉద్యోగాలు వచ్చే ఛాన్సుంది. కొత్త ఉద్యోగాలలో రైతులు, డెలివరీ డ్రైవర్లు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు వంటి జాబ్స్ ఉంటాయి. అదే సమయంలో %ూ×% కారణంగా క్యాషియర్, అడ్మిన్ అసిస్టెంట్ వంటి జాబ్స్ తగ్గుతాయి.

ఈ నేపథ్యంలో ఇప్పటికే ఉన్న 40% నైపుణ్యాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని నివేదిక పేర్కొంది. 63% మంది యజమానులు తమ వ్యాపారాన్ని మార్చడానికి ఇదే అతిపెద్ద అడ్డంకిగా భావిస్తున్నారు. ఈ క్రమంలో కొత్త టెక్నాలజీలు, నైపుణ్యాలను అలవర్చుకోవడానికి సిద్ధంగా ఉన్న వారికే భవిష్యత్‌లో ఉద్యోగాలు ఉంటాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ రేసులో భారత్ చేరడమే కాకుండా అనేక విధాలుగా ముందుందని తెలిపింది.

## స్మాల్-మిడ్ క్యాప్‌దే హవా

**స్టాక్ మార్కెట్లలో మ్యూచువల్ ఫండ్ స్కీముల జోరు**

**డిసెంబర్‌లో 14 శాతం ఎగిసిన పెట్టుబడులు**



ముంబై, జనవరి 9: మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీ స్కీముల్లోకి వచ్చే పెట్టుబడులు గత నెలలో 14 శాతానికిపైగా పెరిగాయి. డిసెంబర్‌లో రూ. 41,156 కోట్లకు చేరాయి. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం విశేషం. కాగా, చిన్న, మధ్యతరహా మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మదుపరులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. దీంతో గత నెల రికార్డు స్థాయికి పెట్టుబడులు వెళ్లాయని భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘం (యాంఫీ) తాజాగా తెలియజేసింది.

**సిప్‌లు ఆకర్షణీయం**

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్) మదుపరులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో సిప్‌ల్లోకి పెట్టుబడులు రూ.25,320 కోట్ల నుంచి రూ.26,459 కోట్లకు పెరిగాయి. దీంతో సిప్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు రూ.13.63 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల్లో ఇది దాదాపు ఐదో వంతుకు సమానం. గత ఏడాది డిసెంబర్ 31నాటికి మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు రూ.66.93 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే నవంబర్ 30న ఇవి రూ.68.08 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, స్టాక్ మార్కెట్లు దిద్దుబాటు దిశగా వెళ్లడంతో డెట్ స్కీముల నుంచి రూ.1.27 లక్షల కోట్ల పెట్టుబడులను మదుపరులు వెనక్కి తీసుకున్నారని, దానివల్లే ఈ తగ్గుదల అని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని తెలిపారు.

**ముమ్ముందు అనిశ్చిత పరిస్థితులే..**

సమీప భవిష్యత్తులో దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితుల్నే చూస్తామని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని చెప్తున్నారు. అమెరికాలో అధ్యక్షుడిగా ట్రంప్ వస్తుండటం.. మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని అంటున్నారు. ప్రతీకార సుంకాలు ప్రభావం చూపవచ్చన్న అంచనాలున్నాయి. అయితే దేశీయ మదుపరులు స్టాక్స్‌లో పెట్టుబడులపట్ల ఆసక్తితోనే ఉంటారన్న అభిప్రాయాన్ని చలసాని వ్యక్తం చేశారు. సిప్ పెట్టుబడులు.. స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్టర్లకున్న ఉన్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు.

**33 న్యూ ఫండ్ ఆఫర్స్**

అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు డిసెంబర్‌లో మొత్తం 33 కొత్త ఫండ్లను ఆఫర్ చేశాయి. వీటి ద్వారా రూ.13,643 కోట్లకుపైగా నిధులను సమీకరించాయి. అంతకుముందు నెల నవంబర్‌లో 18 స్కీములు పరిచయమవగా, రూ.4,000 కోట్ల నిధుల సమీకరణే జరిగినట్టు యాంఫీ తాజాగా ప్రకటించింది. ఇదిలావుంటే థీమ్యాటిక్ కేటగిరీ డిసెంబర్‌లో రూ.15,331 కోట్ల పెట్టుబడుల్ని అందుకున్నది. నవంబర్‌లో ఇది రూ.7,658 కోట్లే. ఇక మిడ్‌క్యాప్ కేటగిరీలోకి రూ.5,093 కోట్లు, స్మాల్‌క్యాప్ రూ.4,667 కోట్లను పొందాయి. బడా స్కీముల్లోకి రూ.2,010 కోట్లు వచ్చాయి. గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌ల్లోకి రూ.640 కోట్ల పెట్టుబడులు వచ్చాయని యాంఫీ సీఈవో చలసాని చెప్పారు.

## టాటా గ్రూప్‌లో పెను మార్పులు

- నోయల్ టాటా కూతుళ్లకు కీలక బాధ్యతలు!



టాటా ట్రస్ట్ ఛైర్మన్ నోయెల్ టాటా కుమార్తెలు మాయ, లియా టాటా సర్ రతన్ టాటా ఇండస్ట్రియల్ ఇనిస్టిట్యూట్ ట్రస్టీల బోర్డులో చేరారు. ఎకనామిక్స్ టైమ్స్ తన నివేదికలలో ఒకదానిలో ఈ సమాచారాన్ని అందించింది. గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు అతిపెద్ద వాటాదారులలో ట్రస్ట్ ఒకటి.. రతన్ టాటా మరణానంతరం టాటా గ్రూప్‌కు అసలు వారసుడు ఎవరు అనే ప్రశ్న ఇప్పటికీ తలెత్తుతోంది. దీనిపై చాలా చర్చ జరిగింది. అయితే, తరువాత రతన్ టాటా సోదరుడు నోయెల్ టాటాకు గ్రూప్ బాధ్యతను అప్పగించారు. ఆయనను ఛైర్మన్‌గా చేశారు. ఇప్పుడు టాటా గ్రూపునకు సంబంధించిన మరో వార్త వెలుగులోకి వస్తోంది. నోయెల్ టాటా కుమార్తెలు సర్ రతన్ టాటా ఇండస్ట్రియల్ ఇనిస్టిట్యూట్ ట్రస్టీల బోర్డులోకి ప్రవేశించారు. ఇది టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ ప్రధాన వాటాదారులలో ఒకటైన టాటా ట్రస్ట్‌లో భాగం. అంతకుముందు అర్నాజ్ కొత్వాల్, ఫ్రెడ్డీ తలతి ట్రస్టీల బోర్డులో ఉన్నారు. నోయెల్ ఇద్దరు కుమార్తెలు, మాయ, లేహ్ ఆమె స్థానంలో ఉన్నారు. దీనిపై అర్నాజ్ కొత్వాల్ మాట్లాడుతూ.. తనను రాజీనామా చేయాలని కోరారు. ఈ నిర్ణయం తర్వాత టాటా గ్రూపులో కొనసాగుతున్న విభేదాలు కూడా తెరపైకి వస్తున్నాయి. తమకు అన్యాయం జరిగిందని అర్నాజ్ కొత్వాల్ గ్రూప్‌లోని మిగిలిన ట్రస్టీలకు లేఖ రాశారు. బలవంతంగా రాజీనామా చేయించారు. కొత్త ట్రస్టీని తీసుకురావడానికి రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చారని చెప్పారు. మయా టాటా క్యాపిటల్‌తో తన వృత్తిని ప్రారంభించింది. ప్రస్తుతం ఆమె టాటా డిజిటల్ కింద టాటా కొత్త యాప్‌లను నిర్వహించే బృందంలో భాగం. లేహ్ టాటా ఇండియన్ హెూటల్స్‌లో వైస్ ప్రెసిడెంట్, %×జు% బిజినెస్ స్కూల్ నుండి మార్కెటింగ్‌లో మాస్టర్స్ డిగ్రీని కలిగి ఉన్నారు.

ఎస్ ఆర్ టి ఐ ఐ లో తన కుమార్తెలకు చోటు కల్పించకముందే నోయెల్ టాటా తన ఇతర నిర్ణయాలతో వార్తల్లో నిలిచాడు. కొద్ది రోజుల క్రితం అతను గ్రూప్‌లో చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అనే రెండు పోస్టులను కూడా నిర్ణయించారు. అందులో అతను ఈ రెండు పోస్టులను తొలగించాడు. దీని వెనుక కంపెనీ ఖర్చు తగ్గడమే కారణమని ఆయన అన్నారు.

## జియో రూ.175కే ఎంటర్‌టైన్‌మెంట్ ప్లాన్

- ఉచితంగా 12 ఓటీటీ యాప్స్!




రిలయన్స్ జియో నుంచి అద్భుతమైన ప్లాన్స్‌ను తీసుకువస్తోంది. ఇందులో పూర్తి స్థాయిలో వినోదం అనుభవించేందుకు చౌకైన ప్లాన్ అందుబాటులో ఉంది. ఈ ప్లాన్‌లో 12 ఓటీటీ యాక్సెస్‌ను కూడా పొందవచ్చు. అంతేకాకుండా ఇంటర్నెట్ వినియోగం కోసం కంపెనీ 10జీబీ డేటాను ఇస్తోంది..

మీరు పూర్తి వినోదం కోసం ఉత్తమ ప్రీపెయిడ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే జియో ఉత్తమ ఎంపికలను అందిస్తుంది. జియో కొన్ని గొప్ప వినోద ప్రీపెయిడ్ ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్‌లలో మీరు చాలా డేటాను, 12 ఓటీటీ యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను పొందుతారు. వీటిలో అత్యంత చవకైన ప్లాన్ రూ.175. ఇదొక డేటా ప్యాక్. దీని వాలిడిటీ 28 రోజులు. ఇందులో ఇంటర్నెట్ వినియోగం కోసం కంపెనీ 10జీబీ డేటాను ఇస్తోంది. ఈ ప్లాన్‌లో మీరు సోనీ లైవ్ , జీ 5 , జియో సినిమాతో సహా మొత్తం 10 ఓటీటీ యాప్‌లకు యాక్సెస్ పొందుతారు.

28 రోజుల వ్యాలిడిటీ ఉన్న ఈ ప్లాన్‌లో, మీరు ప్రతిరోజూ 2జీబీ డేటాను పొందుతారు. ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్ ప్రయోజనంతో వస్తుంది. ఇందులో, మీరు సోనీ లైవ్ , జీ 5తో సహా 12 ఓటీటీ యాప్‌లను ఉచితంగా పొందుతారు. ఈ ప్లాన్ వాలిడిటీ 84 రోజులు. ఇందులో రోజూ 2జీబీ డేటా ఇస్తోంది. ఈ ప్లాన్‌లో కంపెనీ డిస్నీ ం హాట్‌స్టార్ మొబైల్‌కు మూడు నెలల పాటు ఉచిత యాక్సెస్‌ను ఇస్తోంది. ఈ ప్లాన్ ఉచిత కాలింగ్‌ను కూడా అందిస్తుంది. కాలింగ్ ప్రయోజనంతో కూడిన ఈ ప్లాన్‌లో కంపెనీ అమెజాన్ ప్రైమ్ లైట్, జియో సినిమాలకు ఉచిత యాక్సెస్‌ను ఇస్తోంది.

## టీసీఎస్ లాభం 12,380 కోట్లు

ముంబై, జనవరి 9: దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.12,380 కోట్ల నికర లాభం ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం ఎగబాకింది.సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 5.6 శాతం ఎగబాకి రూ. 60,583 కోట్ల నుంచి రూ.63,973 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.64,259 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది. గత త్రైమాసికంలో కొత్తగా 10.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివాసన్ తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## మెమొరీ పవర్ పెరగాలంటే..

## ఇది ఫాలో అవ్వండి..



అరె ఈ వస్తువు ఇప్పుడే కదా ఇక్కడ పెట్టాను ఎక్కడుందబ్బా అని వెతకడం అందరూ చేసేదే. ఇది అప్పుడప్పుడు అయితే ఏ సమస్యా ఉండదు. తరచూ ఇలాగే చిన్న చిన్న విషయాలు మర్చిపోతూ ఉంటే కాస్త ఆలోచించాల్సిందే. వృద్ధాప్యంలో ఉన్నవారు జ్ఞాపకశక్తి కోల్పోవడం అనేది చాలా సాధారణం. కానీ, నేటి కాలంలో చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని వయసుల వాళ్లు మతిమరుపు సమస్య ఎదుర్కొంటున్నారు. ఇంట్లో వస్తువులు ఎక్కడ ఏదీ పెట్టారో గుర్తుండదు. బాగా తెలిసిన స్నేహితులు, బంధువులు ఎదురుపడితే పేరు జ్ఞాపకం రాక మాట తడబడిపోతుంది. మీ పెళ్లిరోజు లేదా పుట్టినరోజు ఎప్పుడని ఎవరైనా అడిగితే ఠక్కున చెప్పలేక తటపటాయిస్తారు. ఎన్నో సార్లు చూసిన ఇష్టమైన సినిమాలోని హీరో పేరు కొన్నిసార్లు ఎంత ఆలోచించినా గుర్తురాక ఇబ్బందిపడతారు. ఇలాంటి సందర్భాలు జీవితంలో ఎప్పుడోకసారి ఎదురైతే మామూలే అని వదిలేయవచ్చు. గంట క్రితం జరిగిన దానిని కూడా మర్చిపోతున్నారంటే అందుకు ఇదే కారణమంటున్నారు మానసిక నిపుణులు. మతిమరపు వచ్చిందని ఆందోళ చెందకుండా..మెమోరీ లాస్ నుంచి బయటపడేందుకు ఇలా చేయాలని సూచిస్తున్నారు.

**మతిమరుపు ఎందుకు వస్తుంది?**

చాలా సార్లు మతిమరుపు రావడానికి కారణం వృత్తిపరమైన ఒత్తిడి లేదా ఆందోళన. సరైన విశ్రాంతి, ఆహారం తీసుకోకపోవడం, మెదడు నిర్విరామంగా పనిచేయడం, అతిగా ఆలోచించడం వంటివి మతిమరుపు వచ్చేందుకు దారితీస్తాయి. సైకియాట్రిస్టుల భాషలో దీన్ని 'ఫర్గెట్ ఫ్లూ' అని పిలుస్తారు. చిన్న విషయాలతో మొదలై క్రమంగా తీవ్రత పెరిగి ముఖ్యమైన విషయాలు మర్చిపోయే పరిస్థితి రావచ్చు. అందుకే ముందే సీరియస్‌గా తీసుకుని ఈ విషయంలో జాగ్రత్తపడాలి.

**ఎలా వదిలించుకోవాలి?**

వైద్యుల అభిప్రాయం ప్రకారం, మీరు మతిమరుపు సమస్యల నుంచి బయటపడాలంటే మీరు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. మెదడుకు పదును పెట్టేందుకు పజిల్స్, సుడోకులు వంటివి సాల్వ్ చేయడం. మెమోరీ గేమ్స్ ఆడటం. ఒత్తిడిని పక్కన పెట్టి పోషకాహారం తీసుకోవడంతో శ్రద్ధ చూపించాలి. కంటినిండా నిద్రపోవాలి. మనసు ప్రశాంతంగా ఉంచుకునేందుకు రోజు కాసేపు ధ్యానం, వ్యాయామం చేయాలి.

**ఈ ఆహారంతో మతిమరుపు పరార్..**

**బాదంపప్పు:** బాదంపప్పులో విటమిన్ %దీ%6, విటమిన్ %జు%లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన జ్ఞాపకశక్తిని పెంచడంలో సహాయపడతాయి. బాదంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తద్వారా ఆకలిని నియంత్రణలోకి వస్తుంది. ఇవి తింటే స్థూలకాయం కూడా రాదు.

**అవిసె, గుమ్మడి గింజలు :** అవిసె, గుమ్మడి గింజల్లో విటమిన్ కె, ఎ, సి, బి6, ఐరన్, జింక్ వంటివి అధికం. ఇవి తరచూ తింటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇతర ఆరోగ్య ప్రయోజనాలూ ఉన్నాయి.

## బరువు తగ్గేందుకు.. తిండి మానేయడం కరెక్టేనా?





అధిక బరువు ఎన్ని సమస్యలకు కారణవుతుందో అందరికీ తెలుసు. సొంత పనులు చేసుకోవ్వకుండా ఇబ్బందులు పెడుతుంది. ఇలాంటి వారు నలుగురిలో కలవాలంటేనే భయపడుతుంటారు. శరీర ఆకారాన్ని చూసుకుని కుంగిపోతూ ఆత్మన్యూనతాభావంతో ఒంటరిగా ఉండేందుకు ప్రాధాన్యం ఇస్తారు. కుటుంబంతో కలిసి పార్టీలు, ఫంక్షన్లకు హాజరయ్యేందుకు అనాసక్తి చూపుతారు. ఎలాగైనా అధిక బరువు వదిలించుకోవాలని అనుకునేవారు తినటం మానేసి కడుపు మాడ్చుకుంటూ ఉంటారు. తరచూ ఉపవాసాలు చేయటం చేస్తుంటారు. ఇలా చేయటం వల్ల బరువు తగ్గినా డీహైడ్రేషన్ సమస్య తలెత్తి నీరసం ఆవహిస్తుంది. ఇలాగే ఎక్కువ కాలం తినకుండా ఉంటే రోగనిరోధక శక్తి తగ్గి ఇతర వ్యాధుల బారిన పడే అవకాశముంది. అయితే, సుదీర్ఘ ఉపవాసాలు.. గంటల తరబడి జిమ్‌లో వర్కవుట్లు చేయకుండానే ఆహారం, జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే చాలు. బరువుని కంట్రోల్ చేయవచ్చని అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

ఇంట్లో రాత్రి వండిన అన్నం, కూరలు మిగిలిపోయాయనో, పాడవుతాయనో ఆకలి తీరినా ఎక్కువ మొత్తంలో తినేస్తుంటారు చాలామంది మహిళలు. రుచికరంగా ఉంటాయని తరుచూ వేపుళ్లు, ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్‌లూ తరచూ తినడం చాలామందికి అలవాటు. ఇలా చేస్తే వేగంగా బరువు పెరిగే ప్రమాదముంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు.. తీరా లావయ్యాక చింతిస్తూ ఉంటారు. అప్పటి నుంచి తిండి తినకుండా మానేయడం లాంటివి చేస్తుంటారు. సడెన్‌గా తినడం మానేస్తే ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. ఇది ప్రాణాంతకంగా పరిణమించే ప్రమాదముంది.

బరువు తగ్గాలంటే రోజుల తరబడి ఉపవాసాలు.. గంటల తరబడి వర్కవుట్లు వద్దే వద్దు. ఆరోగ్యకర జీవనశైలే ముద్దు అంటున్నారు పోషకాహార నిపుణులు. పర్‌ఫెక్ట్ డైట్ అనుసరిస్తూ కంటినిండా నిద్రపోతే చాలు. బరువు దానంటదే అదుపులోకి వస్తుందని సూచిస్తున్నారు.

1. ప్రతిఒక్కరూ రోజుకు 7 నుంచి 8 గ్లాసుల నీళ్లు తాగటం చాలా ముఖ్యం. తగినంత నీటిని తీసుకోకపోతే శరీరం డీహైడ్రేషన్ బారిన పడి రోగనిరోధక శక్తి క్షీణిస్తుంది. శరీరంలోని మలినాలు, వ్యర్థాలు బయటికి పోవాలంటే నీరు తాగటం అవసరం. అప్పుడే వ్యాధుల బారిన పడకుండా ఉంటాం. బరువూ కంట్రోల్‌లో ఉంటుంది.
2. జంక్‌ఫుడ్, వేపుళ్లు, బేకరీ పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మేలు. దానికి బదులు తాజా పండ్లు, ఆకుకూరలు, సలాడ్లు తినటం అలవాటు చేసుకుంటే ఆరోగ్యంతో పాటు మెరిసే చర్మమూ మీ సొంతమవుతుంది.
3. చక్కెరకు బదులుగా బెల్లం, తేనెలు తీసుకుంటూ ఉండండి. ఇవి రుచిగా ఉండటంతో పాటు బరువూ తగ్గేందుకు సహాయపడతాయి.
4. ఒంట్లో కెలోరీలు కరగాలంటే వ్యాయామం తప్పనిసరి. అందుకు భారీ వర్కవుట్లే చేయాల్సిన పనిలేదు. ఇంట్లోనే రోజూ కనీసం గంటైనా చిన్నపాటి ఆసనాలు వేస్తూ ఉంటే చాలు. బరువు తగ్గి శరీరం తేలికగా అవటమే గాక మనసుకీ హాయిగా ఉంటుంది.
5. ఎంత తిన్నా, ఎన్ని వర్కవుట్లు చేసినా శరీరానికి తగినంత విశ్రాంతి లేకపోతే వృథానే. రోజూ 7-8 గంటల నాణ్యమైన నిద్రతోనే మనసు, శరీరం పునరుత్తేజం పొందుతాయని గుర్తుంచుకోవాలి.

## చలికాలంలో షుగర్ లెవల్స్ పెరగకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు




చలికాలంలో పెరిగిన చలికి చాలా మంది వర్కౌట్స్ చేయరు. ఇంట్లోనే ఉంటారు. దీని వల్ల బరువు పెరగడవే కాకుండా, షుగర్ వంటి సమస్యలొస్తాయి. ఆల్రెడీ షుగర్ ఉన్నవారికి బ్లడ్ షుగర్ లెవల్స్ కూడా కంట్రోల్‌లో ఉండవు. కాబట్టి, ఈ టైమ్‌లో ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది. ?షుగర్ అనే సమస్య ఒక్కసారి వచ్చిందంటే అది జీవితాంతం మన వెంటే ఉంటుంది. అందుకే, దీని విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మారుతున్న సీజన్స్ షుగర్‌ని ఎఫెక్ట్ చేస్తుంది. ముఖ్యంగా, చలికాలంలో షుగర్ ఎక్కువగా పెరగడం జరుగుతుంది. ఈ సీజన్‌లోనే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కాబట్టి, షుగర్ ఉన్నవారు చలికాలంలో ఎక్కువగా శ్రద్ధ తీసుకోవాలి. సరైన డైట్, డెయిలీ రొటీన్ ఫాలో అవ్వాలి. దీంతో షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేసుకోవచ్చు. కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. ఈ వివరాలన్నీ తెలుసుకోండి. డయాబెటిస్‌తో బాధపడేవారు డైట్ విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది. సరైన ఫుడ్ తీసుకోవాలి. అవన్నీ పోషకాహారమై ఉండాలి. నీరు కూడా ఎక్కువగా తాగాలి. చలిగా ఉందని ఎక్కువ మంది నీరు తాగరు. కానీ, చలికాలమైనా హైడ్రేటెడ్‌గా ఉండడం చాలా ముఖ్యం. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో లేకపోతే వెంటనే డాక్టర్‌ని కన్సల్ట్ అవ్వాలి.

**ఏం తినాలి**

చలికాలమైనా, ఏ కాలమైనా ఆరోగ్యంగా ఉండేందుకు ఫైబర్ ఎక్కువగా ఉండే బచ్చలికూర, పాలకూర, ఆకుకూరలు, మెంతులు, క్యారెట్, బ్రకోలీ వంటి కూరగాయలు తీసుకోవాలి. వీటితో పాటు బాదం, వాల్‌నట్స్‌ని తగిన పరిమాణంలో తీసుకోండి. పీచు, ప్రోటీన్స్‌ని ఎక్కువగా తీసుకోవాలి. దీంతో షుగర్ లెవల్స్ త్వరగా పెరగవు. ఎక్కువగా గ్యాప్ ఇవ్వకుండా మధ్యమధ్యలో లైట్ ఫుడ్ తీసుకోండి.

**హైడ్రేషన్**

ఈ చిల్లీ సీజన్‌లో చాలా మంది నీరు తాగరు. కానీ, బాడీని హైడ్రేట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. డీ హైడ్రేషన్ కారణంగా కూడా బాడీలో బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయి. అందుకే, రోజంతా కనీసం 2 నుంచి 3 లీటర్ల నీరు తాగాలి. చలిగా ఉందనిపిస్తే గోరువెచ్చగా చేసుకుని ఆ నీటిని తాగాలి. దీంతో హెల్దీగా ఉంటారు.

**ఏం తినకూడదు**

ప్రాసెస్డ్ ఫుడ్స్, స్వీట్స్, పిండి, చక్కెరతో తయారైన ఫుడ్స్ తీసుకోవద్దు. చలికాలంలో ఎక్కువగా వేడిగా ఉండాలని నూనెలో వేయించిన బజ్జీలు, సమోసాలు ఎక్కువగా తింటారు. వీటిని ఎక్కువగా తింటే మొదటికే మోసమని గుర్తుపెట్టుకోండి. అందుకే, సరైన ఫుడ్ తీసుకోండి.

**వర్కౌట్**

చలికాలంలో వర్కౌట్స్ చేయడానికి చాలా మంది కష్టపడతారు. బయటికి వెళ్లరు. దీంతో బరువు పెరుగుతారు. షుగర్ లెవల్స్ కూడా పెరుగుతాయి. అలా కాకుండా రోజుకి 30 నిమిషాలైనా వాకింగ్, లైట్‌గా వర్కౌట్స్ చేయడం మంచిది. ఎండలో నడవడం మంచిది. దీని వల్ల జలుబు వంటి సమస్యలు కూడా రావు. యోగా, స్ట్రెచింగ్, తేలికపాటి వర్కౌట్స్ చేయాలి. దీని వల్ల రక్త ప్రసరణ సరిగా ఉంటుంది. దీంతో షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.


**రెగ్యులర్ చెకప్**

షుగర్ ఉన్నవారు రెగ్యులర్‌గా వారి షుగర్ లెవల్స్‌ని రెగ్యులర్‌గా చెక్ చేసుకోవడం మంచిది. బ్లడ్ షుగర్‌ని ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. షుగర్ లెవల్స్ పెరిగినట్లు గమనిస్తే వెంటనే డాక్టర్‌ని కలవండి.

**ఎండ అవసరమే**

ఇక చలికాలంలో ఎండ తక్కువగా ఉంటుంది. కానీ, ఈ టైమ్‌లో కూడా సరైన విధంగా, ఎండ తగిలేలా చూడండి. ఎండలో ఉండడం వల్ల విటమిన్ డి సరిగా దొరుకుతుంది. దీంతో మీ మెంటల్ హెల్త్ బాగుంటుంది. రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ చేయడంలో విటమిన్ డి హెల్ప్ చేస్తుంది. కాబట్టి, రోజుకి కనీసం 15 నుంచి 20 నిమిషాలు ఎండలో కూర్చోవడం మంచిది.

## ఉదయాన్నే తినకూడని 5 రకాల పండ్లు



పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మనందరికీ తెలుసు. కానీ, ఖాళీ కడుపుతో కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలకు బదులుగా హాని కలుగుతుందని మీకు తెలుసా? ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ పండ్లను తీసుకోవడం వల్ల గ్యాస్, కడుపునొప్పి, అసిడిటీ, జీర్ణక్రియకు సంబంధించిన అనేక సమస్యలు వస్తాయి. కొన్ని పండ్లలో ఉండే మూలకాలు ఖాళీ కడుపుతో మన శరీరానికి హాని కలిగిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఖాళీ కడుపుతో తినకూడని పండ్ల గురించి తెలుసుకుందాం.

**అరటిపండు:**

అరటిపండు మంచి శక్తి వనరు అయినప్పటికీ, ఖాళీ కడుపుతో తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. అరటిపండులో అధిక మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది. ఇది ఖాళీ కడుపుతో తీసుకుంటే శరీరంలో మెగ్నీషియం, కాల్షియం అసమతుల్యతను కలిగిస్తుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

**ఆరెంజ్:**

ఆరెంజ్ అత్యంత ఇష్టపడే సిట్రస్ పండు. కానీ, ఖాళీ కడుపుతో తినడం వల్ల కడుపులో ఎసిడిటీ, బర్నింగ్ సెన్సేషన్ వస్తుంది. ఆరెంజ్‌లో ఉండే యాసిడ్ ఖాళీ కడుపుతో మన జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది.

**జామ:**

జామలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు మంచిదని భావిస్తారు. కానీ, ఖాళీ కడుపుతో దీన్ని తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, గ్యాస్ వంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడే అవకాశాలు పెరుగుతాయి.


**లిచీ:**

లిచీలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది. ఇది ఖాళీ కడుపుతో ఇన్సులిన్ స్థాయిలను ప్రభావితం చేస్తుంది. దీన్ని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో బలహీనత, అలసట ఏర్పడుతుంది.

**మామిడిపండు:**

మామిడిపండులో సహజ చక్కెర అధికంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో దీన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది కాకుండా, ఖాళీ కడుపుతో మామిడిని తినడం వల్ల కడుపులో భారం, గ్యాస్ ఏర్పడుతుంది.

## హెచ్‌ఎంపీవీ మొదట ప్రభావితం అయ్యే అవయవం



హెచ్‌ఎంపీవీవేగంగా వ్యాప్తి చెందుతుండటంతో ప్రపంచంలోని దేశాలు ఆందోళన చెందుతున్నాయి. కోవిడ్ -19 తర్వాత, చైనాలో వందలాది మందిని ఇబ్బంది పెట్టిన హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ,క్రమంగా ఇతర దేశాలలో వ్యాప్తి చెందుతోంది. భారత్‌లో ఇప్పటి వరకు 5 వైరస్ కేసులు నమోదయ్యాయి. బెంగళూరు, అహ్మదాబాద్‌తోపాటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో ఈ కేసులు నమోదయ్యాయి. అయితే, హెచ్‌ఎంపీవీ మొదట ఏ అవయవాన్ని ప్రభావితం చేస్తుంది? శరీరంలో ఎలాంటి మార్పులు సంభవిస్తాయి? అనే విషయాలను తెలుసుకుందాం..

**ఏ అవయవాన్ని ప్రభావితం చేస్తుంది?**

ఈ వైరస్ ముందుగా ఊపిరితిత్తులు, శ్వాసనాళాలను లక్ష్యంగా చేసుకుంటుంది. ఈ ఇన్ఫెక్షన్ శ్వాసకోశ వ్యవస్థ యొక్క కణాలను దెబ్బతీస్తుంది. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలిగించడంతో పాటు, దగ్గు, అనేక ఇతర సమస్యలను కలిగిస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో, చిన్న పిల్లలు, వృద్ధులలో వేగంగా వ్యాపించి తీవ్రమైన శ్వాసకోశ వ్యాధికి కారణమవుతుంది.